సంపుటము — I
నెం. 2

12 జనవరి 1995
గురువారము,
(శక సం. 1916, పుష్యం 22).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయ సూచిక

| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | ప్రకటన. | .. 37 |
| 2. | సభాపతి ఎన్నిక | .. 37 |
| 3. | ప్రకటనలు : (1) ఉప సభాపతి ఎన్నిక గురించి. | .. 65 |
| | (2) శాసనసభలో వివిధ పార్టీల నేతల నియామకముల గురించి. | .. 65 |
| | (3) గవర్నరుగారి ప్రసంగం గురించి. | .. 66 |

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1995.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| తాత్కాలిక సభాపతి | : | శ్రీ ఎన్. యతిరాజారావు |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎన్. స్టైలాస్ |
| | : | శ్రీ బి. సుబ్బారావు |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ బి.వి. శర్మ |
| | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| | : | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | : | శ్రీ అహమద్ అతావుల్లా |
| | : | శ్రీమతి టి. అంజనీబాయి |
| | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | : | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | : | శ్రీ ఎన్. సువర్ణరాజు |
| | : | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | : | శ్రీ ఇ. నరసయ్య |
| | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. కాశిరాం |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(మొదటి సమావేశము : రెండవ రోజు)

గురువారము, 12 జనవరి, 1995.

(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది)

(తాత్కాలిక సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రకటన

తాత్కాలిక సభాపతి:- నిన్న ప్రమాణ స్వీకారం చేయని సభ్యులు ఉన్నట్లయితే వారు ఇప్పుడు ప్రమాణస్వీకారం చేయవలెను.

(ఎవరూ చేయలేదు)

## సభాపతి ఎన్నిక

తాత్కాలిక సభాపతి:- ఆంధ్రప్రదేశ్ విధానసభ కార్యవిధాన కార్యక్రమ నిర్వహణ నియమావళిలోని ఏడవ నియమమును అనుసరించి సభాపతి పదవికి యధావిధిగా నిర్దేశము చేయబడిన సభ్యుల పేర్లను, ప్రతిపాదకుల పేర్లను ముందుగా సభకు నేను చదివి వినిపించ వలసియున్నది.

| | | | |
|---|---|---|---|
| 1. | అభ్యర్థి పేరు | : | శ్రీ వై. రామకృష్ణుడు |
| | ప్రతిపాదించిన వారు | : | శ్రీ ఎన్.టి. రామారావు |
| 2. | అభ్యర్థి పేరు | : | శ్రీ వై. రామకృష్ణుడు |
| | ప్రతిపాదించిన వారు | | శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు |
| 3. | అభ్యర్థి పేరు | : | శ్రీ వై. రామకృష్ణుడు |
| | ప్రతిపాదించినవారు | : | శ్రీ పి. అశోక గజపతి రాజు |
| 4. | అభ్యర్థి పేరు | : | శ్రీ వై. రామకృష్ణుడు |
| | ప్రతిపాదించినవారు | : | శ్రీ పి. ఇంద్రారెడ్డి |
| 5. | అభ్యర్థి పేరు | : | శ్రీ వై. రామకృష్ణుడు |
| | ప్రతిపాదించినవారు | : | శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి |

*An asterisk before the name indicates confirmation by the Member.

| | | |
|---|---|---|
| | అభ్యర్థి పేరు | శ్రీ వై. రామకృష్ణుడు |
| | ప్రతిపాదించిన వారు | శ్రీ పి. నాగేశ్వరరావు |
| 7. | అభ్యర్థి పేరు | శ్రీ వై. రామకృష్ణుడు |
| | ప్రతిపాదించినవారు | శ్రీ టి. వెంకటేశ్వరరావు |
| 8. | అభ్యర్థి పేరు | శ్రీ వై. రామకృష్ణుడు |
| | ప్రతిపాదించినవారు | శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు |
| 9. | అభ్యర్థి పేరు | శ్రీ వై. రామకృష్ణుడు |
| | ప్రతిపాదించినవారు | మహమ్మద్ అమానుల్లాఖాన్ |
| 10. | అభ్యర్థి పేరు | శ్రీ వై. రామకృష్ణుడు |
| | ప్రతిపాదించినవారు | శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి |

యథావిధిగా నామనిర్దేశము చేయబడిన అభ్యర్థి

శ్రీ వై. రామకృష్ణుడుగారు ఒక్కరే అయినందున, సభాపతి పదవికి

శ్రీ వై. రామకృష్ణుడుగారు ఎన్నుకోబడినట్లు ప్రకటించుచున్నాను.

(సభ అంతా చప్పట్లతో మారుమ్రోగింది)

శ్రీ వై. రామకృష్ణుడుగారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. శ్రీ వై. రామకృష్ణుడుగారిని సభాపతి స్థానానికి తీసుకురావలసిందిగా సభా నాయకుడిని, ఇతర పార్టీల నాయకులను కోరుతున్నాను.

(ముఖ్యమంత్రి మరియు ఇతర పార్టీల నాయకులు శ్రీ వై. రామకృష్ణుడుగారిని అధ్యక్ష స్థానమునకు సగౌరవముగా తీసుకువెళ్ళి ఆశీనులను గావించిరి)

శ్రీ ఎన్.టి. రామారావు.— గౌరవనీయులు, బాధ్యతాయుతులు, ప్రజాస్వామ్య ప్రతినిధులు, ఉదాత్తమమయిన విధానాలకు సమాజ సంసేవలకు అంకితమయిన గౌరవ నెయులయిన శాసనసభ్యులందరికి నా హృదయపూర్వకమయినటువంటి అభినందనలు, శుభాభినందనలు. పదవ శాసనసభకు సభాపతిని మనము ఎన్నుకొని గౌరవించవలసిన బాధ్యత ఉందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఇంతవరకు ఈనాడు గౌరవించబడినటువంటి వ్యక్తి ఒకపార్టీ మనిషి కావచ్చు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన శాసనసభ్యులకే కావచ్చు. కాని ఈనాడు శాసనసభకు గౌరవప్రదంగా అధ్యక్షుడిగా మనం ఎన్నుకొన్నాము. అంటే ఈనాడు ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. సభకు గుర్తుగా – సభాధ్యక్షులుగా ఉంటూ సభా గౌరవాన్ని పాటిస్తూ, సభ ఎందుకు నిర్దేశించబడింది, ఏ కార్యక్రమాలు ప్రజాహితమగా జరుపుతోందని సమీక్షిస్తూ, సమీకరిస్తూ ఎప్పటికప్పుడు ఈ శాసనసభ గౌరవాన్ని నిలబెట్టే వ్యక్తిగా వారికి ప్రత్యేకమయిన హోదా అందరిచేత ఈనాడు సంతరింప చేయబడిందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. నామినేట్ చేసినది మేమే అయినప్పటికి, ప్రతి పార్టీవారు గౌరవంతో, ఉదాత్తంతో తమను శాసనసభ సభ్యుడిగా గౌరవించారు

కాబట్టి తమ యొక్క బాధ్యత, అవగాహన, ఆచరణ, ధర్మము, కర్తృత్వం ఎంతో విస్తార
మయిందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ శాసనసభ గౌరవం అంతా తమ చేతుల్లో
పెట్టబడిందనీ, తమ పర్యవేక్షణలో సాగబడుతుంది కాబట్టి పూర్తిగా ఈ శాసనసభ
గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యతవహించేది తమరే అని గౌరవంగా వ్యక్తం చేస్తున్నాను. ఏ
నిష్పక్షపాతబుద్ధి అక్కరలేదు, ఎవరు అనేది దృష్టిలో ఉండకూడదు, ముఖ్యంగా తమకు
ఉండకూడదు. సమాజమే మనకు దేవాలయం. పేద మానవుడే మనకు దేవుడు. ఎవరయితే
ఈనాడు మనందరిని సభ్యులుగా గౌరవించి ఎన్నుకున్నారో వారికి సరయిన సామాజికపర
మయిన న్యాయం కల్పించడం మనందరి ధర్మం. ఈనాడు వ్యక్తిగతమయిన విషయాలకు ఏ
మాత్రం చోటు ఇవ్వకుండా మన రాష్ట్ర గౌరవాన్ని, మన నియోజకవర్గ గౌరవాలను, మన
బాధ్యతలను పూర్తిగా గుర్తించి అందరూ వ్యవహరించేటట్లు సభా గౌరవాన్ని పాటించుకుంటూ,
ఏ విధంగా ప్రజా హితవుకు అంకితమయి ముందుకుసాగాలో దానిని నిష్పక్షపాతంగా
నిర్వహించేటట్లు తమరు ఈనాడు గౌరవించబడ్డారని సవినయంగా మనవిచేస్తున్నాను. ఈ
సభా గౌరవం తమ నిర్వహణ మీద ఆధారపడి ఉంటుంది. ఒకరిని ఒకరు ద్వేషించుకోవడం
కానీ, ఒకరిని ఒకరు ఈర్ష్యతోగానీ, మరొక విధానంతోగానీ కించపరచుకునేట్లు జరగ
కూడదని తమకు సవినయంగా మనవిచేస్తున్నాను. మా ధ్యేయం ఎంతవరకు తెలియజేశాము. 10.10
మీ గౌరవం కాపాడడానికి మావార్టీ శాయశక్తులా ప్రయత్నం చేస్తుందని హామీ ఇస్తున్నాను. ఉ.
ఎవరైతే ఈరోజు ప్రతిపక్షంలో వున్నారో వారు కూడా ప్రజాగౌరవం కాపాడవలసినవారు
కాబట్టి వారికి మేము ప్రాముఖ్యతనిస్తామని సభాముఖంగా సవినయంగా మనవిచేస్తున్నాను.
మేము తమరుచెప్పేది వినవలసినవారము, ప్రజాసంక్షేమానికి, మన రాష్ట్రసంక్షేమం కాపాడ
డానికి మాకంటే ఎక్కువబాధ్యత తమరిపై ఉందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఏవిధంగానూ
సమాజానికి ద్రోహంజరగకుండా, స్వార్థపరత్వం మన హృదయాలలోనికి రానీయకుండా, మన
ఆచరణలోనికి రానీయకుండా పూర్తిగా సభా గౌరవానికి పాటుపడవలసిన బాధ్యత మనందరి
పైనా ఉందని నా సోదరులకు మనవిచేస్తున్నాను. మేము తక్కువగా మాట్లాడతాము.
తమరు ఏ విధంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తారు, ఏ విధంగా ప్రజలను కాపాడతారు, ఏ
విధంగా తిండి లేని వారిని, ఆధారము లేని వారిని, అధికారం దుర్వినియోగం కాకుండా
సమాజాన్ని రక్షించగల్గుతారు, స్వార్థరహితంగా ప్రవర్తించగల్గుతారు అలాగే నూతన
విధానానికి అంకితమై ముఖ్యంగా సభా గౌరవానికి వన్నె తేవాలని ఆకాంక్షిస్తున్నాను. సభా
గౌరవం తమరి పై ఆధారపడి ఉందని సవినయంగా మనవిచేస్తున్నాను. తమరిపై వ్యతిరేక
భావముతో వాదించడం జరగదు. మావారి తరఫున నేను చెబుతున్నాను; తమరు చెప్పింది
వింటాము. పూర్తిగా న్యాయ సమ్మతంగా ఉంటూ ప్రజలకు న్యాయం, సంక్షేమం
కల్గిస్తాము. వర్గ, వర్గము లేని సమాజాన్ని సృష్టించడానికే మా తెలుగుదేశం పార్టీ
ఈనాడు ప్రయత్నం చేస్తున్నదని సవినయంగా మనవిచేస్తున్నాను. తమరి ఆలోచనలను
తీసుకుంటాము. ఆలోచనలు ఎప్పుడూ హితవుగా ఉండేవే తీసుకోవాలి. సమాజానికి ఏ
విధమైన ద్రోహము జరిగినా, జరుగబోతున్నా దానిని జరుగనీకుండా చూడాలని మనవి
చేస్తున్నాను. మీరు చెప్పింది మేము ఆచరిస్తాము. సమాజానికి ఉపయోగపడే విధంగా,
మంచితనంతో పూర్తి అంకిత భావముతో మేమందరము పనిచేస్తామని సవినయంగా మనవి
చేస్తున్నాను. స్వాతంత్ర్యం 1947లో పొందినప్పటికి గత ప్రభుత్వాలు పేద ప్రజలకు
పేదరికం నుంచి నిష్కృతి కలిగించలేక పోయాయి. పేద వారికి గానీ, బ్రతుక లేని వారికి
గానీ, రాష్ట్ర పరిపాలనలో ఏమైనా ద్రోహాలు జరిగితే పూర్తిగా వాటిని గమనించాల్సిన

బాధ్యత తమపైన్నే ఉంటుందని సవినయంగా మనవిచేస్తున్నాను. రాష్ట్ర గౌరవాన్ని కాపాడ డానికి వచ్చిన వారము, కాపాడవలసిన వారము; పూర్తిగా తెలుగుదేశం అందుకు అంకితమౌతుందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఆ గౌరవాన్ని కాపాడవలసిన ప్రజా నాయకులు తమరు అందుకే ఆ గౌరవం తమరికి వచ్చింది. సమాజానికి ఏ విధంగా గౌరవం కల్పించాలి, ఏ విధమైన శాసనాలు మనం తయారుచేయాలి, అవి ప్రజలకు పనికి వస్తాయా? ఎంతవరకు పనికివస్తాయి దీనివలన ప్రజలకు ఎంతవరకు మేలు జరుగుతుంది, మనకు ఇచ్చిన బాధ్యత ఏ విధంగా నిర్వర్తించగల్గుతాము, ఏ విధంగా ఈనాడు బజారులో అడుక్కుతినే వారిని కాపాడగల్గుతాము, ఏ విధంగా ప్రజల యొక్క ఆస్థిపాస్తులకు రక్షించ గలుగుతాం, ప్రజా గౌరవం ఏవిధంగా కాపాడగలుగుతాం, ఏ విధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ భారతదేశంలో ఒక గొప్ప రాష్ట్రంగా నిర్మించగలుగుతామనేది మన చేతుల్లో ఉంది. మన గౌరవం కాపాడడం, సభకి న్యాయమైన గౌరవప్రదమైన స్థానం కల్పించడం ఎప్పటికప్పుడు చేస్తున్న విధానాలు, మనం గౌరవించవలసినవి మనం ఆచారపడవలసినవిగా కావాలని, ఆదర్శం కావాలని కూడా సవినయంగా మనవిచేస్తున్నాను. తమరి గౌరవం కాపాడడం మా ధర్మంగా భావిస్తున్నాను. అదే విధంగా సభా గౌరవాన్ని తమరు కాపాడండి. ఈనాడు మెజారిటీ ఉంది కదా అని మా ఇష్టంవచ్చినట్లు మమ్మల్ని కూడా ప్రవర్తించనీయవద్దు. మా పార్టీపరంగా ఏమైనా లోపాలు జరిగితే నేను బాధ్యతవహిస్తాను. మీ వాక్కులను పరిరక్షించడానికి కృషి చేస్తానని, మీ ఔన్నత్యం కాపాడడానికి కూడా కృషి చేస్తామని సవినయంగా మనవిచేస్తున్నాను. మీరు మా పార్టీ వారు కాదు, అందరి పార్టీల వారు ఈ సభా గౌరవం కాపాడవలసిన వారు. మీకు మా పూర్తి మద్దతు ఉంటుందని తెలియచేస్తున్నాను. రాష్ట్ర ప్రగతికి, పరిశుద్ధమైన విధానాలకు మా సేవలు అంకిత మౌతాయని సవినయంగా మనవిచేస్తున్నాను. కార్యదీక్షత కల్గిన తమరు ఆ స్థానానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని, మన ప్రజాస్వామ్యానికి వన్నె తేవాలని నేను హృదయపూర్వకంగా కోరుకొంటున్నాను. తమరు ఈనాడు అధ్యక్షునిగా ఎన్నికకావడం అందరికీ అంగీకారయోగ్యంగా ఉండడంతో మీ బాధ్యత ఇనుమడించింది. తమరికి తగినంత ధైర్యాన్ని, ప్రోత్సాహాన్ని ఆ భగవంతుడు ఇవ్వాలని కోరుతున్నాను. మీ విజయాన్ని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- అధ్యక్షా, మీరు 10వ శాసనసభకు ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నిక కావడంతో ఈ సభ గౌరవం పెరిగింది. మేము ప్రజాస్వామ్యముపైన, చట్ట సభపైన ప్రగాఢమైన విశ్వాసం ఉన్న కాంగ్రెస్ పార్టీగా ప్రజా సమస్యలను పరిష్కరించడానికి, ప్రజలకు న్యాయం చేయడానికి మా పూర్తి సహాయం సహకారాలు మీకు అందచేస్తామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అధ్యక్షా, మీరు అతి చిన్నవాయసులోనే 1983లో ఈ సభకు శాసనసభ్యునిగా ఎన్నికైనారు శాసన సభ్యునిగా మంత్రిగా ఎన్నో బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించారు. మీకు ఈ ప్రజా స్వామ్యంపైన, చట్ట సభలపైన విశ్వాసం ఉంది. మీతోబాటుగా కలిసి పనిచేసిన సందర్భాలు మాకూ చాలా ఉన్నాయి కాబట్టి మీకు మా పైన పూర్తి విశ్వాసం ఉన్నది. ముఖ్యంగా 10వ శాసనసభకి ప్రజలు తీర్పు యిచ్చినారు, చాలా పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చింది. తెలుగు దేశం పార్టీ పైన చాలా గురుతరమైన బాధ్యత ఉన్నది, అదే విధంగా ప్రతిపక్ష పార్టీ అయిన మా పార్టీ పైన కూడా గురుతరమైన బాధ్యత ఉన్నదనే

మాట మేము మరచిపోలేదు. మరచిపోము కూడా. మేము 1989లో అధికారంలోకి వచ్చిన తరువాత అయిదు సంవత్సరములపాటు ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి గాను ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, యితర పార్టీలు అందజేసిన సహాయ సహకారాలతో న్యాయం చేయడానికి ప్రయత్నం చేశాము. అయిదు సంవత్సరములపాటు అధికారంలో ఉండి రాష్ట్రాభివృద్ధి గాంచుటకు తెలుగుదేశం పార్టీకి ప్రజలు మద్దతు తెల్పి మెజారిటీ యిచ్చారు. గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు చాలా సందర్భాలలో ఈ సభలో ప్రజా సమస్యలను చర్చించకుండానే మిగిలిపోయాయి అన్న చెడ్డ పేరు అప్పుడప్పుడు వచ్చింది. అలా కాకుండా ప్రజలు ఆశించిన మేరకు ఈ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి పేద వారికి న్యాయం చేయడానికి, పేదలు ఆకాంక్షిస్తున్న సమస్యలను కూలంకశంగా చర్చించుకోవడానికి మీరు నిశ్పక్షపాతంగా వ్యవహరించి ప్రతిపక్ష పార్టీలకు పూర్తి విశ్వాసం నమ్మకం కలగచేస్తారని నాకు నమ్మకం ఉంది. మీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడాన్ని మేము కూడ మా పార్టీ తరఫున అభినందిస్తున్నాము. మేము కూడా మా పార్టీ ఉ. తరఫున సభ అవసరం వచ్చినప్పుడు ఈ శాసనసభను పిలిచి, సమస్యలను చర్చించి, ఈ రాష్ట్ర అభివృద్ధికి కృషిచేస్తారనీ, రాష్ట్రానికి న్యాయం చేస్తారనీ, న్యాయం జరుగుతుందనీ ఆశిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, 10వ శాసనసభకు సభాపతిగా మీరు ఏకగీవ్రంగా ఎన్నికైనందుకు నా తరఫున, మా భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. ఈ బాధ్యతాయుతమైన స్థానంలో వున్న మీరు 10వ శాసనసభ సమావేశాలలో ఆంధ్రప్రదేశ్‌యొక్క సర్వతోముఖాభివృద్ధి కోసం జరిగే చర్చలలో, ప్రజల నుంచి వచ్చే ఆశలను, ఆకాంక్షలను తీర్చే విధంగా, తదనుగుణమైన సేవను మీరు చేస్తారనీ, అందులో మీరు కృతకృత్యులౌతారనీ నేను హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను. సభానాయకులు శ్రీ ఎన్.టి. రామారావుగారు సముచితమైన నిర్ణయం తీసుకుని మీ పేరును ప్రతిపాదించడంలో మంచి పని చేశారని నాభావన. అందుకనే అన్ని పార్టీలవారు మిమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. కనుక వారిని కూడా ఈ సభాముఖంగా నేను అభినందిస్తున్నాను. సభాకార్యక్రమాల నిర్వహణలో మీరు ఆత్మ విశ్వాసంతో, నిబ్బరంతో, రాగద్వేషాలకతీతంగా ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాను. ప్రతిపక్షమైనా, రాష్ట్ర ప్రజలకు సేవచేయడంలో మీ బాధ్యతలు నిర్వర్తించడంలో మేము నిండు మనసుతో మా సహకారం అందిస్తామనీ మనవిచేస్తున్నాను. ఈ సభా గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడటంలో సభాపతి గౌరవాన్ని కాపాడటంలో మా బాధ్యత మేము నిర్వహిస్తామని మనవిచేస్తున్నాను. ఈ 5 సంవత్సరాలలో ప్రజల మంచి చెడ్డలు చూడటములోను, ప్రజా సమస్యలు పరిష్కరించడంలోనూ మా తోడ్పాటు వుంటుందనీ, ప్రతిపక్ష పార్టీ పాత్ర వహిస్తూ, ప్రభుత్వమునకు మా సహాయ సహకారాలనందిస్తామని తెలియచేస్తున్నాను. మీరు ఈ పదవిలో బాధ్యతాయుతంగా వర్తించడంలో కృతకృత్యులు కావాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, 10వ శాసనసభకు అత్యంత బాధ్యతాయుతమైన, గౌరవనీయమైన, ఉన్నత పదవికి మీరు సభాపతిగా ఏకగీవ్రంగా

ఎన్నికైనందుకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పార్టీ తరఫున నేను ముందుగా అభినందిస్తున్నాను. ముఖ్యంగా మీతోనాకు సభాపతిగా ఎన్నిక కాకముందునుంచే పరిచయం వుంది. మీరు పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేసినప్పుడు మీతో పనిచేసే అవకాశం నాకు లభించింది. ఆ సందర్భంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జరిగే లోటుపాట్లను బయటకు లాగడంలో మీకు గల సమర్థత, మీరు నిర్వహించిన పాత్ర, మీ ఓపిక నాకు సంతోషాన్ని కలిగించింది. మీరు అడ్వకేట్ సహజంగా, దానితోబాటు గౌరవనీయ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఈ అత్యంతోన్నతమైన పదవిని అధిష్టించి, నిష్పక్షపాతంగా, రాగద్వేషాలకతీతంగా మీరు వర్తించేందుకు వీలుగా ప్రతిపక్షంగా మేము మీకు మా సహాయ సహకారాలను అందిస్తామని చెబుతున్నాను. మీ పాత్ర ప్రస్తుతం అతి కీలకమైనది. ప్రధానంగా మేము మీ సూచనలు, దానితోబాటు మీరనుసరించే పద్ధతులకు మా పార్టీ నడుచుకుంటుందని మనవిచేస్తున్నాను. సభాపతిగా ఈ శాసనసభా గౌరవాన్ని, విలువలను కాపాడటంలో మీ బాధ్యత చాలా కీలకమైంది. ప్రతిపక్షం యొక్క, ప్రభుత్వ పక్ష సభ్యులయొక్క హక్కులను కాపాడటంలోనూ, రక్షించడంలోనూ మీరు సమర్థవంతంగా వ్యవహరిస్తారని, సభలో జరిగే చర్చలు, సమస్యలు సమర్థవంతంగా నిర్వహిస్తారనీ, సభ గౌరవాన్ని ఇనుమడింపచేస్తారని ఆశిస్తూ, మా తోడ్పాటు మీకు ఎల్లప్పుడూ వుంటుందని చెబుతూ ముగిస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, 10వ శాసనసభా సభాపతిగా మీరు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా మా పార్టీ తరఫున మా హృదయపూర్వక అభినందనలు. సభాపతిగా మన ఆంధ్ర రాష్ట్రంలో నెలకొన్న సంప్రదాయం, సభాపతులుగా వాళ్ళు సూచించిన కొన్ని సంప్రదాయాలను మీ దృష్టికి నేను తీసుకురావలసిన అవసరం లేదు. అదే విధంగా సభాపతి స్థానాన్ని భారతదేశంలో వుండేటువంటి స్పీకర్స్, బ్రిటన్, ఫ్రెంచ్ స్పీకర్స్‌తో పోల్చి చూసుకోవలసిన సందర్భాలు ఎన్నో వున్నప్పటికీ దాదాపు 300 సంవత్సరాలు ఈ స్పీకర్ వ్యవస్థలో మన భారతదేశం - ముఖ్యంగా గౌరవనీయులు మన రాష్ట్రానికి చెందిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నిలిపిన సంప్రదాయాలను మనం ఒకసారి ఆలోచించాలి. అంతేకాకుండా 1921 నుంచీ 1969 వరకూ వున్నటువంటి ఆరుగురు లోక్‌సభ స్పీకర్స్, సర్ వైట్, వి.జె. పాటిల్, అయ్యంగార్, జి.వి. మావ్లాంకర్, సర్దార్ హుకుం సింగ్, సంజీవరెడ్డిగార్లకు సంబంధించిన అంశాలను మరొకసారి పాటించాలి. సభానాయకులు గౌరవనీయులు ఎన్.టి. రామారావుగారు ఈ ఆంధ్ర రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలవారికి ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. ఆ పరంపరంలోనే మీరు చేయాలి. సమస్యలు మీ ద్వారా ప్రభుత్వానికి చెప్పడానికి తగు సమయం మీరు మాకు కేటాయించాలి. రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్షం లేదు. ప్రతిపక్ష పార్టీలు కొన్ని గ్రూపులుగా మాత్రమే మిగిలాయి. ప్రజల తీర్పు యిది.

(నవ్వులు)

వాటినీ ఎలా గుర్తిస్తారో, నిర్వహిస్తారో - ఇలాటప్పుడే జస్టిస్ చేయాలి. పాలకవర్గంపై మొగ్గు చూపకుండా జాగ్రత్తపడాలి. ఎంత చిన్న గ్రూపు అయినా, చిన్న చిన్న గ్రూపులు అయినా ప్రజల తీర్పు యిది. అది ఏవిధంగా వున్నా ప్రజాస్వామిక మౌలిక విలువలను

కాపాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఈ రాష్ట్ర సభాపతి ప్రజలలో యింకా నమ్మకాన్ని కలిగిస్తారని నా భావన. అదే నేను మీ నుంచి ఆశిస్తున్నాను. ముఖ్యంగా 10 సంవత్సరాలనుంచీ మిమ్ములను చూస్తున్నాను. శాసనసభకు, ఈ పదవికి మీరు అలంకార ప్రాయులు. ఈ పదవిలో మీరు ఆచితూచి వర్తించవలసివుంది. మీరు అలా మీ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, సరైన నిర్ణయాలు చేస్తారన్న ఆశతో నేనున్నాను. మన భారత దేశంలో 33వ ప్రిసైడింగు ఆఫీసర్ల సమావేశం 1968, ఏప్రియల్ నెలలో ఢిల్లీలో జరిగిన సంగతి మన అందరికి తెలుసు. ప్రిసైడింగు ఆఫీసర్సు సమావేశములో శ్రీ నీలం సంజీవ రెడ్డిగారు ఇచ్చిన సూచనలు మనం మరచి పోవద్దు. ప్రధానంగా ఒకసారి శాసనసభలో శాసన సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైన తరువాత వారు ఏ పార్టీపైన ఎన్నికైనారో ఆ పార్టీకి వెంటనే రాజీనామాచేయాలని ఆ సమావేశములో చెప్పడం జరిగింది. ఒకసారి శాసన సభాపతిగా ఎన్నికైన తరువాత మళ్లీ మంత్రిగానో ముఖ్యమంత్రిగానో కావాలనేటటువంటి ఆశ కూడా ఉండటానికి వీలులేదు. శాసన సభాపతి తమయొక్క విధులను నిర్వర్తించేటటు వంటి సందర్భంలో ఖచ్చితంగా దీనిని పాటించాలని ప్రిసైడింగు ఆఫీసర్సు సమావేశంలో వచ్చినటువంటి సందర్భాన్ని మీకు మనవిచేస్తున్నాను. శ్రీ నీలం సంజీవరెడ్డిగారు లోకసభ స్పీకరుగా ఎన్నికైన తరువాత ఆయన కాంగ్రెసు పార్టీకి రాజీనామా చేసినటువంటి సంగతి మీకు తెలుసు. సాంప్రదాయం మనం చెబుతాము కాని ఇప్పుడు అమలు జరగడంలేదు. దురదృష్టవశాత్తు 10 సంవత్సరాలుగా నేను చూస్తున్నాను. ఒకసారి స్పీకరుగా ఎన్నికైన వారు మరల పార్టీలు మార్చడమో, ఎన్నికల్లో ఓడిపోవడమో ఇటువంటి పద్ధతి చూశాము. ప్రిసైడింగు ఆఫీసర్సు సమావేశంలో ఇది కూడా స్పష్టంగా చెప్పినారు. శాసన సభాపతి పార్టీనుంచి ఎన్నిక అవుతాడు. పార్టీని త్యజించినాడు కాబట్టి మరల ఎన్నికల్లో కూడా ఏకగ్రీవంగా ఉండాలని అన్ని పార్టీలు కూడా చెప్పడం జరిగింది. ఇవన్నీ కూడా మీరు దృష్టిలో ఉంచుకొనడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను ఈ రాష్ట్ర శాసన సభలో ప్రజాస్వామిక మౌలిక విలువలే కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా మా భారతీయ జనతాపార్టీ పరంగా ప్రస్తుతం ఉన్న సమస్యలు తెస్తాము. ఇబ్బంది కల్గించ కుండా మీచేత గెంటింపబడకుండా మేము తగు జాగ్రత్తలు తీసుకొంటామని, మీ విధులకు ఎలాంటి ఆటంకము ఉండదని మా పార్టీపరంగా మీకు హామీ ఇస్తున్నాను. మీరు నాకు ఇచ్చినటువంటి అవకాశానికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

شری محمد امان اللہ خان (چندرائن گٹہ) :- جناب اسپیکر صاحب آج دسویں اسمبلی سیشن کیلئے اسپیکرشپ کی حیثیت سے آپکو انتخاب کیا گیا۔ آپکو ہماری پارٹی مجلس بچاؤ تحریک کی جانب سے دلی مبارکباد دیتا ہوں میں اس اسمبلی میں ۱۹۷۸ء سے مسلسل اسمبلی کا ممبر رہا ہوں۔ میں چیف منسٹر مسٹر این ٹی راما راؤ صاحب کو مبارکباد دیتا ہوں کہ انھوں نے ایک نوجوان کو اسپیکر کیلئے انتخاب کئے ہیں میں سمجھتا ہوں کہ جتنے بھی سابقہ اسپیکر تھے کونڈیا چودھری سے لیکر سری پدا راؤ صاحب تک ان سب میں آپ بہت ہی کم عمر کے ہیں یہ چیف منسٹر مسٹر این ٹی راما راؤ صاحب نے نوجوان کو اسپیکر بنا کر نوجوانوں کی حوصلہ

افزائی کی ہے جیسا کہ آپکو معلوم ہے کہ اس ریاست کا یہ یک انقلابی الیکشن تھا ۔ ریاست کے سارے مسلمان کانگریس سے بیزار ہو کر این ٹی راما راؤ صاحب کو ووٹ دیئے ہیں ۔ ان کو اقتدار میں لائے ہیں مسلمانوں کے مسائل ہریجنوں اور دلتوں کے مسائل کے تعلق سے آپ زیادہ سے زیادہ بات کرنیکا ہمیں موقع دیں ۔ ہمارے ساتھ انصاف کریں ۔ آپ کو مجلس بچاؤ تحریک کی جانب سے پھر مبارکباد دیتا ہوں ۔ آپ کا شکریہ ۔

Sri Asaduddin Owaisi (Charminar):- Sir, on behalf of my Party, All India Majlis Ittehad-ul-Muslemeen, I extend warm congratulations on your unamimouse election to the august office of Hon'ble Speaker of this Assembly. Sir, you know very well that the minorities face many problems. I hope you would keep up the great democratic traditions of our country which are very dear to us and that you would provide us an opportunity to represent the problems of minorities. I congratulate the Hon'ble Chief Minister, Sri N.T. Rama Rao for choosing a person from backward community to be the Speaker. Sir, I, on my behalf and on behalf of my Party, will extend cooperation to you and I hope you would carry on your job in an effective manner. I thank you for giving me this opportunity, Sir.

Sri P. Ashok Gajapathi Raju (Minister for Commercial Taxes and Legislative Affairs):- Speaker Sir, we are rather delighted to have a senior legislator who is conscious of his responsibilities installed today unanimously in this House, as the Hon'ble Speaker. Sir, we know your capabilities. In the past whether in the ruling party or in the opposition or as a Minister in Government, you have always upheld the high traditions in this House, Sir. Every House has good speakers who have by their work enhanced the prestige and dignity of the House. Unfortunately there has been a slippage. Traditions, as exist in a number of countries, do not exist in our country because we do not follow those things in principle and in practice. We have evolved our own procedures. The Leader of the House has assured you in no uncertain terms that you are free and we will abide by all the decisions taken by the Chair. I assure you Sir that our Government will not try to subvert the Chair. Please feel free to enhance the values of our parliamentary democracy. We are aware that we have minor political parties and major political parties. But in my legislative career this is the first time that the Andhra Pradesh Legislative Assembly is going to function without a Leader of the Opposition. This is new situation people over faced. Unfortunately, we are going to have only Floor Leaders. The lifeline of our parliamentary democracy is the Leader of the House and the Leader of the Opposition. These were the Leaders who could intervene in any debate....

Sri Ch. Vidyasagar Rao:- As far as main opposition party is concerned you have to take a decision. How can he announce the decision, Sir?

Sri P. Ashok Gajapathi Raju:- I am not announcing the decision on it. You are aware that even to move any motion of debate, without 10% stength of the House it is impossible to do it. If you have lame duck opposition, it is not possible. That is my opinion. I am bringing it to your notice, Sir. You are free to take a decision. But the highest traditions of parliamentary democracy and practices have to be upheld. That is what I am humbly submitting. I do not want to influence your decision. The reason for my submision is that we are in a very unusual situation. In my legislative career, which started in 1978, whenever the House met initially there was a Leader of the Opposition. This is the first time that we do not have that office. This is an unusual situation and I hope you would be able to overcome it with your wisdom and the confidence that you have. Sir, we are delighted to have you here as the Hon'ble Speaker and we hope that your tenure will add lustre to the democratic practices of our State. Thank you, Sir.

Sri Vanka Satyanarayana (Penugonda):- Sir, the Hon'ble Minister is quoting wrongly. In the year 1972, there was no opposition.... 10 ని.

(Interruptions)

Mr. Speaker:- This is only a felicitations address. We will discuss these things later.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there were only Floor Leaders at that time. But.....

(Interruptions)

Sri M. Kodanda Reddy:- Sir..... Sir....

Mr. Speaker:- Kodanda Reddy Garu, it is only a felicitations address. The Minister expressed his opinion. That's all.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈరోజు ఈ హౌస్‌కి కాకుండా, ఆంధ్ర రాష్ట్రం గర్వపడే విధంగా, ఒక బీ·సి·కి చెందిన నాయకుడిని స్పీకర్‌గా ఎన్నుకోవడం జరిగింది· అతి చిన్న వయస్సులోనే వున్న మీరు, ఈ రోజు అత్యున్నత స్థానాన్ని పొందారు· నాకు మీతో 1983 నుండి సంబంధాలున్నాయి· పార్టీ కార్యకర్తగా, జనరల్ సెక్రటరీగా, మంత్రిగా పనిచేసారు· నాకెప్పుడూ మీరంటే చాలా గౌరవము· మీరు ఏ పనులు చేసిన చాలా నిష్ఠగా క్రమశిక్షణలో పని చేశారు· ఇప్పుడు మిత్రులు విద్యాసాగరరావుగారు చెప్పారు· మా నాయకుడు ముందే చెప్పారు – అసెంబ్లీ సమావేశాలు ప్రతినెలా నాలుగు ఐదు రోజులు పెడతామని·

(రూలింగ్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

వారు ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రములో ఉన్నతమైన సాంప్రదాయాలను పెడతామని చెప్పారని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా, ఈ రోజు ఒకసారి ఆలోచిస్తే మిత్ర పక్షాలు, తెలుగు దేశం పార్టీ కలిసి 253 సీట్లకు పైన గెలిచాము. అయినప్పటికీ, సంఖ్య ముఖ్యము కాదు. ఏ సమస్య వచ్చినా, ప్రజా ప్రతినిధులతో ప్రజా సమస్యలను డిస్కస్‌చేసి, వారిచ్చిన సలహాలు మంచివని తోచినప్పుడు ఇంప్లిమెంట్ చేయాలని మాకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారని తెలియజేస్తున్నాను. రూలింగ్ పార్టీ అనిచెప్పి ఎక్కువ మాట్లాడడం జరగదు. మేమందరం కూడా తెలుగుదేశం పార్టీ తరఫున హామీ ఇస్తున్నాము. మెంబరుకు ముఖ్యంగా పూర్తి స్వేచ్ఛ వుంటుంది. అందరం కలసికట్టుగా పనిచేసి, నూతన సంప్రదాయాలను భారతదేశములోనే ఆదర్శవంతంగా వుండేట్లు చూడటానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. వున్నటువంటి సమయాన్ని వృథాకానివ్వకుండా, అందరి సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి ఆ విధంగా చర్చించుకోవలెనని, ఆ విధంగా చర్చలు జరుగుతాయని ఆశిస్తున్నాను. ఎవరికి అనుమానము వుండనక్కరలేదు. ఆల్ పొలిటికల్ పార్టీలను కోరు తున్నాను. ఏమంటే, మనందరం కలసి ఒక నూతన సాంప్రదాయాన్ని క్రియేట్ చేద్దాం. భారతదేశములోనే ఆదర్శవంతమైన హౌసుగా చేసుకొందాము. అందరినీ కలిసి రావలసిందిగా కోరుతున్నాను. ఈ రోజు అసెంబ్లీ అంటే మేమేదో అన్సర్ చెప్పడం, మీరు క్వశ్చన్ వేయడం కాకుండా, ప్రజలకు ఉపయోగపడే విధంగా – ఎక్కడ అధికారము మిస్‌యూజ్ జరిగినా, ఏ పార్టీవారయినా సరే మనందరం కలసి యాక్షన్ తీసుకునే పరిస్థితి వుంది. ఆ విధంగా అందరం కలసి సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి చర్చించుకోవలసిన అవసరముందని తెలియచేస్తున్నాను. ఆ విధంగా చర్చలు జరుగుతాయని నేను ఆశిస్తున్నాను. ఒక ప్రతిపాదన పెట్టారు. మీరు పార్టీనుండి రాజీనామా చేసి, పార్టీలకు అతీతంగా ఉంటే బాగుంటుందని చెప్పడం జరిగింది. రాజకీయ పార్టీలు -- మీరందరూ ఒప్పుకొని, రాబోయే ఎలెక్షన్స్‌లో మరల ఆయన మీద కంటెస్ట్ పెట్టమని డిసిషన్ తీసుకుంటే, మేము కూడా ముందుకు వస్తాము. మాకు ఏ మాత్రం అనుమానం లేదు.

(రూలింగ్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఏమైనా, ఒక ఉన్నతమైన సాంప్రదాయాన్ని క్రియేట్ చేసిన సంతోషాన్ని తెలియ చేస్తున్నాను.....

(ఇంటరప్షన్స్)

యునానిమస్ ఎలెక్షన్ అని అందరూ ఇప్పుడే ఎనౌన్స్ చేయాలి. ఇప్పుడు కూడా ఎవరికి సాధ్యముకాని ప్రోగ్రాము ఒకటి తీసుకోవడం జరిగింది. ఎవరయితే పేదవారుగా వున్నారో వారికి అన్నము పెట్టాలనే ఉద్దేశముతో రూ. 2 లకు కేజీ బియ్యము వేలుకానప్పటికి కూడా, మా నాయకుడు రూ. 2 కె.జి. బియ్యం ఎనౌన్స్ చేయడమే కాకుండా, ఇంప్లిమెంట్ కూడా చేస్తున్నారు. అదే విధంగా టోటల్‌గా ప్రొహిబిషన్ పెట్టారు. ఈ రూ. 2 కే.జి. బియ్యము పథకము భారత దేశములోనే ఆదర్శవంతంగా వుంటుంది. ఈ రోజు ప్రతి రాష్ట్రములో కూడా అదే పరిస్థితి వచ్చింది. అందరూ రూ. 2 కే.జి. బియ్యం అడుగుతున్నారు. టోటల్ ప్రొహిబిషన్ పెట్టమని అడిగే అవకాశం వచ్చింది. ఈ హౌస్‌ను

వారు ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రములో ఉన్నతమైన సాంప్రదాయాలను పెడతామని చెప్పారని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా, ఈ రోజు ఒకసారి ఆలోచిస్తే మిత్ర పక్షాలు, తెలుగు దేశం పార్టీ కలిసి 253 సీట్లకు పైన గెలిచాము. అయినప్పటికీ, సంఖ్య ముఖ్యము కాదు. ఏ సమస్య వచ్చినా, ప్రజా ప్రతినిధులతో ప్రజా సమస్యలను డిస్కస్‌చేసి, వారిచ్చిన సలహాలు మంచివని తోచినప్పుడు ఇంప్లిమెంట్ చేయాలని మాకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారని తెలియజేస్తున్నాను. రూలింగ్ పార్టీ అనిచెప్పి ఎక్కువ మాట్లాడడం జరగదు. మేమందరం కూడా తెలుగుదేశం పార్టీ తరఫున హామీ ఇస్తున్నాము. మెంబరుకు ముఖ్యంగా పూర్తి స్వేచ్ఛ వుంటుంది. అందరం కలసికట్టుగా పనిచేసి, నూతన సంప్రదాయాలను భారతదేశములోనే ఆదర్శవంతంగా వుండేట్లు చూడటానికి ప్రయత్నించాలని కోరుతున్నాను. [illegible] సమయాన్ని వృథాకానివ్వకుండా, అందరి సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి ఆ విధంగా చర్చించుకోవలెనని, ఆ విధంగా చర్చలు జరుగుతాయని [illegible]స్తున్నాను. ఎవరికీ అనుమానము వుండనక్కరలేదు. ఆల్ పొలిటికల్ పార్టీలను కోరి[illegible] ఏమంటే మనందరం కలసి ఒక నూతన సాంప్రదాయాన్ని క్రియేట్ చేద్దాం. భారతదేశములోనే [illegible] చేసుకొందాము. అందరిని కలిసి రావలసిందిగా [illegible]తున్నాను. ఈ రోజు [illegible] మేమేదో అన్యం చెప్పడం, మేము కక్షశ్చన్ [illegible] కాకుండా, ప్రజలకు ఉపయోగపడే విధంగా - ఎక్కడ అధికారము మిస్‌యూజ్ [illegible], [illegible] పార్టీవారైనా సరే మనందరం కలసి యాక్షన తీసుకునే పరిస్థితి వుంది. ఆ [illegible] అందరం కలసి సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి చర్చించుకోవలసిన అవసరముందని తెలియజేస్తున్నాను. ఆ విధంగా చర్చలు జరుగుతాయని నేను ఆశిస్తున్నాను. ఒక ప్రతిపాదన [illegible] మీరు పార్టీనుండి రాజీనామా చేసి, పార్టీలకు అతీతంగా ఉంటే బాగుంటుందని చెప్పడం జరిగింది. రాజకీయ పార్టీలు - మీరందరూ ఒప్పుకొని, రాబోయే ఎలెక్షన్స్‌లో మరల ఆయన మీద కంటెస్టు పెట్టమని డిసిషన్ తీసుకుంటే, మేము కూడా ముందుకు వస్తాము. మాకు ఏ మాత్రం అనుమానం లేదు.

(రూలింగ్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎమైనా, ఒక ఉన్నతమైన సాంప్రదాయాన్ని క్రియేట్ చేసిన సంతోషాన్ని తెలియ జేస్తున్నాను.....

(ఇంటరప్షన్స్)

యునానిమస్ ఎలెక్షన్ అని అందరూ ఇప్పుడే ఎనౌన్స్ చేయాలి. ఇప్పుడు కూడా ఎవరికి సాధ్యముకాని ప్రోగ్రాము ఒకటి తీసుకోవడం జరిగింది. ఎవరయితే పేదవారుగా వున్నారో వారికి అన్నము పెట్టాలనే ఉద్దేశముతో రూ. 2 లకు కేజీ బియ్యము వీలుకానప్పటికి కూడా, మా నాయకుడు రూ. 2 కె.జి. బియ్యం ఎనౌన్స్ చేయడమే కాకుండా, ఇంప్లిమెంట్ కూడా చేస్తున్నారు. అదే విధంగా టోటల్‌గా ప్రొహిబిషన్ పెట్టారు. ఈ రూ. 2 కే.జి. బియ్యము పథకము భారత దేశములోనే ఆదర్శవంతంగా వుంటుంది. ఈ రోజు ప్రతి రాష్ట్రములో కూడా అదే పరిస్థితి వచ్చింది. అందరూ రూ. 2 కే.జి. బియ్యం అడుగుతున్నారు. టోటల్ ప్రొహిబిషన్ పెట్టమని అడిగే అవకాశం వచ్చింది. ఈ హౌస్‌ను

హుందాగా నిర్వహించి, ఇంతవరకు ఏ స్పీకర్‌కూడా నిర్వహించని విధంగా, ప్రజాస్వామ్య సంప్రదాయాలను నెలకొల్పి మంచి పేరు ప్రతిష్ఠలను తేవాలని కోరుతున్నాను. మీకు వచ్చే మంచి పేరులో మాకూ అందులో షేర్ వుంటుంది. మేము గర్వపడేవిధంగా మా స్పీకర్‌గారు ఈ విధంగా చేశారని గర్వంగా చెప్పుకొనేలాగ హౌస్‌ను నిర్వహించేవిధంగా సభ్యులందరూ కోపరేట్ చేయవలెనని కోరుతున్నాను. అందరు సభ్యులు సహకరించేలాగ చూడవలసిందిగా వెంకటేశ్వర స్వామిని కోరుతున్నాను. అన్ని విధాలుగా మీకు భగవంతుడు శక్తి, యుక్తులను, బలాన్ని ఇవ్వాలని కోరుకొంటూ ఈ అవకాశమిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

జైహింద్

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్).- అధ్యక్షా, ఇది పదవ అసెంబ్లీ. స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు నేను మా పార్టీ తరఫున మీకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు శాసనసభ్యులుగా, మంత్రిగా ఉన్న రోజుల్లో నేను కూడా ఇక్కడ మంత్రిగా శాసనసభ్యుడిగా వుంటిని. మీరు కోఆపరేటివ్ మినిస్టరుగా గానీ, లేక మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టరుగా గాని మీరు తీసుకొన్న పనులు ఎంతో అభినందనీయంగా వుండె. నేను మీతో మనవిచేసేది – మొన్నటి వరకు మేము అధికారపక్షములో వుంటిమి. ఈ రోజు ఈ వైపు వచ్చాము. ప్రజల తీర్పును ఎవరు కాదనేది లేదు. ముఖ్యంగా మనవిచేసేదేమంటే "మాకు, మిత్రపక్షాలకు సుమారుగా 253 సీట్లు వచ్చాయి. మమ్ములను అడిగె నాధుడు లేడని" అధికారపార్టీ వారు అనుకుంటే, అది ఎంతవరకు సబబో వారే ఆలోచించుకోవాలని మనవిచేస్తున్నాను. వారు ఈ బలాన్ని చూచి ఇప్పుడే అంతా అయిపోయిందని అనుకొంటున్నారు. ఇంకా 5 సంవత్సరాలు గడిపేది వుంది. వారు తీసుకున్న కార్యక్రమాలు సంతోషకరమైనవే. పేద ప్రజలకు రూ. 2 కె.జీ. బియ్యం ఇస్తామని ఎలెక్షన్ ముందు చెప్పారు. టాక్సులు వేయమని చెప్పారు. కానీ ప్రజలందరూ అన్ని కోణాల నుండి చూస్తున్నారు. చేసేది ఏమిటి? ఇక్కడ ఏమి చెబుతున్నారు? మీరు చేసేది ఏమిటి? బయట ఏమి చేస్తుండ్రు. అనేది ప్రజలు గమనిస్తూ వుంటారు. మాట్లాడేవి ఇక ముందు ముందు వున్నాయి. మేము ఎప్పుడు కానీ ప్రతిపక్ష నాయకుడిగా పదవి కావాలని ఎవరినీ కోరుకోలేదు. మాకు ప్రజలు 26 సీట్లు ఇచ్చి ఎన్నుకొన్నందుకు మేము సంతోషంగా వున్నాము. వారికి వచ్చిన బలాన్ని చూచి మురిసిపోతే, మరల రాబోయే ఎలెక్షన్స్‌లో – మాకు 26 సీట్లు అయినా వచ్చాయి కానీ వారికి ఎన్ని సీట్లు వస్తాయో? 26 కన్నా తక్కువ వస్తాయేమో చెప్పలేము, వారు జాగ్రత్తగా....

(ఇంటరప్షన్స్)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- మీకు వచ్చినట్లు కొత్త సంఖ్యా బలం....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్దన రెడ్డి:- మాట్లాడేదానికి వున్నాము. చప్పట్లు కొట్టేదానికి లేకున్నా. కాంగ్రెస్ పార్టీకి 26 మంది అయినా కూడా, వున్న ప్రతిపక్షాల కన్నా మేము ఎక్కువగా వున్నాము. కనుక మేము ఏ హోదాను ఒకరిని అడిగి తీసుకొనే వాళ్లము కాము. ప్రజలు ఇస్తే తీసుకొంటాము. మీరు పార్టీకి రాజీనామా పెట్టాలా వద్దా అన్న విషయం ఇక్కడ తెలుగుదేశం పార్టీవాళ్లు, బి.జె.పి. వాళ్లు కూర్చొని మీరు మీరు నిర్ణయం తీసుకోండి. నేను మీతో మనవిచేసేది ఈ సందర్భములో కూర్చున్న మా అందరికి, సభకు న్యాయం జరిగేట్లు చూస్తారని, అంతేకాకుండా నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

Sri K. Vidyadhar Rao:- Sir, I heartily congratulate you for being elected as Speaker, by all the Parties. This is a great opportunity for you to uphold the high ideology in which I have believed. With the experience as a Legislator, for the past 12 years, we know you fully well Sir, and your strong belief in upholding the rules and regulations governing the business transaction of the House.

Sir, I did have many an opportunity to work with you, especially during the last 5 years, when we were in the opposition. We are also well aware of your formidable belief to restrict anything that was going outside the business of the House and your strong convictions and observations. I am sure Sir with your experience as a Legislator for the past 12 years and your full knowledge of the rules and regulations governing the business transactions of the House, you will have a strong will and firm commitment to build up a high ideology and set new trends in the august Legislature.

Mr. Speaker, Sir, any debate in the Legislature, without the constructive participation of the opposition has no meaning. So, I would request you Sir, whatever may be the opinion my opposition friends hold, as our Hon'ble Leader of the House has categorically assured this House, that the opposition will be given its due place and the high ideology or the observations made by the opposition will be given maximum respect. Sir, I am one hundred per cent with him. If we have to have a meaningful discussion, meaningful participation, the opposition should be given its place of priority, irrespective of the debate. There are no two words or two opinions about that. At the same time, we request you Sir, as the people reposed confidence in us, by electing us with a massive mandate, we will also be given an opportunity to express our constructive views which can be debated, considered and acted upon.

Sir, I once again congratulate you on your unanimous election, and assure you that we will extent our maximum co-operation to you and to this august House, to have a meaningful discussion, renew the principles and high ideologies and gain respect among all other Legislative Assemblies.

Thank you Sir.

శ్రీమతి కె. ప్రతాభాభారతి:- అధ్యక్ష మహోశయా - మాకు ఇప్పుడు కూడా మైక్ రావడం లేదు - అధ్యక్ష మహోశయా, ఈరోజు తమరు పదవ శాసనసభకు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నా తరఫున, పార్టీ తరఫున మీకు అభినందనలు తెలియ చేస్తున్నాను. అధ్యక్షా, తమతో 1983 నుంచి కూడా నాకు పరిచయము ఉంది. మొట్టమొదటిసారిగా 1982లో తెలుగుదేశం పార్టీ అధినేత అయిన శ్రీ రామారావుగారు పార్టీ స్థాపించినప్పుడు వారి యొక్క స్ఫూర్తితో పార్టీలో చేరడం, 1983లో వారు మనకు టిక్కెట్లు ఇస్తే కంటెస్ట్ చేసి గెలవడం జరిగింది. అప్పుడు ఆ రోజు కేబినెట్‌లో మనకు అవకాశం కల్పించారు; మీకు, నాకు, మనందరికి కూడా. 1983 నుంచి కూడా మనము కొలేగ్స్‌గా ఉన్నాము. మీరు రాష్ట్ర ప్రభుత్వములో ఎన్.టి. రామారావుగారు 1983లో ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి కూడా న్యాయశాఖ మంత్రిగా, అదే విధంగా కార్పొరేషన్ మినిస్టర్‌గా, మున్సిపల్ శాఖామాత్యులుగా మీయొక్క పోర్టుఫోలియోలను సమర్థవంతముగా నిర్వహించి నిష్పక్షపాతముగా ఎంతో మంచి పేరు సంపాదించుకున్నారనేటటువంటిది రాష్ట్ర ప్రజలందరికి కూడా తెలుసు. అంతేగాకుండా 1989 నుంచి అయిదు సంవత్సరాలు అపోజిషన్‌లో శాసనసభ్యులుగా మనము ఉండి చాలా ఇష్యూస్ పైన యుద్ధం చేసినటువంటి సంగతి అందరికీ తెలిసినదే సార్, మీకు ఒకటి తెలియజేస్తున్నాను. మీరు సమర్థవంతముగా నిర్వహించగలరు. ఇంతకుముందు విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ చెప్పారు; రెండు మాటలు మాట్లాడితే మీరు ఒకటే మాట మాట్లాడతారని చెప్పారు. గత స్పీకర్‌గారు సభ్యుల కంటె ఎక్కువ మాట్లాడే వారు. అయితే మీరు అట్లా కాకుండా సమర్థవంతముగా బాధ్యతలు నిర్వహిస్తారనేటటువంటి పూర్తి దృఢ విశ్వాసం మాకు ఉంది. తప్పకుండా న్యాయం చేస్తారనేటటువంటిది సభానాయకులుగారు కూడా తెలియజేసారు. నిష్పక్షపాతముగా వ్యవహరిస్తూ న్యాయం చేయాలని చెప్పి తెలియచెప్పడం జరిగింది. మేమందరం కూడా వారియొక్క మాటలకు కట్టుబడి ఉండి మీకు పూర్తి సహాయ సహకారాలు ఇవ్వడం జరుగుతుంది. మీరు కూడా సక్రమంగా నిర్వహిస్తూ పేరుప్రఖ్యాతులు గడిస్తారని ఆశిస్తున్నాను. మీరు సభ గౌరవాన్ని నిలబెడతారని మాకు పూర్తి విశ్వాసం వుంది. శాసనసభ్యులు కొత్తగా ఎన్నికైన వారు వచ్చారు. గతములో, ముఖ్యంగా బేక్ బెంచెస్ వారికి చాలా తక్కువ అవకాశం ముందు బెంచెస్ వారికి, మంత్రులకే ఎక్కువ అవకాశం ఉండేది. మాకు, మహిళా సభ్యురాండ్రకు అనుకున్న విధంగా అవకాశం దొరకలేదు. అధ్యక్షా, అధ్యక్షా, అధ్యక్షా అని అన్నా కూడా మా అభిప్రాయాలు తెలియచేయడానికి అవకాశం దొరకలేదు. ఇప్పుడు మహిళా సభ్యులకు అధికంగా ప్రాతినిధ్యం ఇచ్చి అవకాశం కల్పించి, ఈ సభ యొక్క, రాష్ట్రం యొక్క గౌరవాన్ని ఇనుమడింప చేస్తారని, ఆ పదవికి మంచి గౌరవాన్ని కలుగచేస్తారనే విశ్వాసము ఉంది. భగవంతుడు అన్ని రకాలుగా మీ బాధ్యతలు సమర్థవంతముగా నిర్వహించడానికి మీకు శక్తియుక్తులను ప్రసాదించాలని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

Sri K. Bapi Raju (Attili):- Sir, on a point of clarification....

Mr. Speaker:- Bapi Raju Garu, it is only a felicitation address. So, there is no question of clarification. You can reflect your opinion while you are speaking. Please resume your seat.

Sri K. Bapi Raju:- Sir, I do not want to speak further on this. I want to react only to the speech delivered by the Hon'ble Lady Member. ఆ పరిస్థితిలో గౌరవప్రదమైన ఆ స్థానాన్ని గౌరవిస్తామే తప్ప ఆ స్పీకర్‌గారిని అలా అనడం సంప్రదాయం కాదని విజ్ఞప్తి చేస్తున్నాను. అది కూడా కండెమ్ చేయండి. స్పీకర్‌గారిని గౌరవిస్తాము, వారు గౌరవించబడతారు. అంతేకాకుండ the decorum of the House is to respect the Chair. అంతే తప్ప అది మంచిది కాదని సలహా ఇస్తున్నాను. తరువాత .... you may keep it in the record or you may expunge it. We do not mind.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- గౌరవ సభాపతిగారు, వివిధ సమస్యలపట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా గత 12 సంవత్సరాల నుంచి శాసనసభ్యునిగా, గౌరవ మంత్రిగా మీతో పరిచయం ఉన్న పరిస్థితి ఉంది.

ఈ రోజు భారతదేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో సభాపతి స్థానం కీలకమైనదని చెప్పకతప్పదు. మనకు ప్రజాస్వామ్యం సిద్ధించిన నాటినుంచీ ప్రజాస్వామిక పార్లమెంటరీ వ్యవస్థలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు సభాపతిగా ఉన్న వారందరూ గొప్పవారే. ఈనాడు 10వ శాసనసభకు సభాపతిగా ఎన్నికకాబడిన మీరు శాసనసభకు తెలుగుదేశం పార్టీనుంచి ఎంపికకావడం జరిగింది. ఇందాకే మా పార్టీ నాయకుడు గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. శాసనసభలో రాజకీయాలకు అతీతంగా సామాజిక, ఆర్థిక, సాంఘిక సమస్యలపట్ల స్పందించే ఏ సభ్యుడినైనా మీరు గౌరవించాలి, సభకు హుందాతనాన్ని తేసుకురావాలి. తద్వారా నూతన విధానాలకు రూపకల్పన చేయాలని మా నాయకుడు స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రజాస్వామిక పార్లమెంటరీ వ్యవస్థలో ఈ దేశాన్ని, మన రాష్ట్రాన్ని అనేక సంవత్సరాల పాటు పరిపాలించిన వారు ఎవరో మనందరికీ తెలుసు. వారి పరిపాలనా పరంపరలో ఉత్పన్నమైన అనేక సమస్యలు - పేదరికం, నిరుద్యోగం, మత విద్వేషాలూ, ఆర్థిక అసమానతలూ - ఈ సమస్యలన్నింటినీ తెలుగుదేశం పార్టీ ఇటీవల జరిగిన శాసనసభా ఎన్నికల సందర్భంలో ప్రజలముందు పెట్టడం జరిగింది. శాంతికోసం, సంఘీభావం కోసం, సమానత్వంకోసం, ప్రజాస్వామ్య వ్యవస్థకోసం, లౌకిక వ్యవస్థ కోసం, నీతివంతమైన పాలన కోసం ప్రజలు స్పందించిన ఫలితంగానే తెలుగుదేశం పార్టీ పట్ల, మా నాయకుడి పట్ల విశ్వాసాన్ని ప్రకటించి తెలుగుదెశం పార్టీని అధికారంలోకి పంపించడం జరిగింది. ప్రజలయొక్క ఈ ఆకాంక్షలకు అనుగుణంగా సభను నడిపించడంకోసం సభాపతిగా ఉన్న మీరు అందరి

అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని హుందాతనంగా సభను నిర్వహించేప్పుడు ప్రయాణం సాగిస్తారని మాలాంటి యువకులందరి అభిప్రాయం. మౌలిక సమస్యల పరిష్కారంకోసం, చట్టాలను రూపొందించడంకోసం, సామాజిక న్యాయంకోసం, సమగ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించడంకోసం శాసనసభ్యులందరికీ సభాపతిగా వున్న మీరు తగిన అవకాశాన్ని కల్పించి, రాజకీయాలకు అతీతంగా నూతన వ్యవస్థ నిర్మాణదిశగా ప్రయాణం కొనసాగిస్తారని ఆశిస్తూ, మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):- అధ్యక్షా, ఈ 10వ శాసనసభకు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నా హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. మీ అనుభవం, హుందాతనం, అంకితభావం, మీ నిరాడంబరతా - ఇవన్నీ ఈ పదవికి అర్హతలుగా భావించి పెద్దలందరూ మీకు ఈనాడు ఈ గౌరవాన్ని కల్పించడం జరిగింది. మరి గత ఐదు సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా ఉండి, అంతకుపూర్వం మంత్రి పదవిని నిర్వహించి ఉన్నప్పటికీ, శాసనసభ్యుడిగా ఉన్న కాలంలో ఎం.ఎల్.ఏ. హాస్టల్‌నుంచి శాసన సభకు మాతో పాటు ఆర్.టి.సి. బస్‌లో రావడం జరిగింది, ఆ సాన్నిహిత్యాన్ని పురస్కరించుకొని మీకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేయాలన్న కోరికతో నేను మాట్లాడడం జరుగుతోంది. శాసన సభాపతిగా ఎన్నికైన మీరు ఏదో ఒక పార్టీకి చెందిన వ్యక్తిగా కాకుండా నిష్పక్షపాతంగా సభా కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆశిస్తున్నాను. మేము కూడా ఏ పార్టీకి సంబంధించిన వాళ్ళం కాము కాబట్టి మమ్మల్ని కూడా దృష్టిలో పెట్టుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం మాకు కూడా తగిన అవకాశం కల్పించాలని మనవిచేస్తూ మరొకసారి మీకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూర్):- అధ్యక్షా, మీరు ఏకగ్రీవంగా స్పీకర్‌గా ఎన్నికైనందున మా పార్టీ తరఫున మొదటే మా సహచరులు అభినందనలు తెలియజేశారు. నా వ్యక్తిగతంగా కూడా మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. గతంలో మన శాసన సభకు అనేక మంది పెద్దలు స్పీకర్లుగా ఉన్నారు. నాకు గుర్తున్నంతవరకు 1956లో ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రావతరణ అనంతరం మొట్టమొదట అయ్యదేవర కాళేశ్వరరావుగారు స్పీకర్‌గా ఉన్నారు. అదే విధంగా బి.వి. సుబ్బారెడ్డిగారు, పిడతల రంగారెడ్డిగారి లాంటి అనేక మంది పెద్దలు స్పీకర్లుగా ఉండి మంచి సాంప్రదాయాల్ని సృష్టించారు. ఏది ఏమైనా నేను ఒక విషయం మాత్రం మనవిచేస్తున్నాను. నేను చాలా చిన్నతనంలోనే 1967లో శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాను. గతంలో అధికారపక్ష సభ్యులుగానీ, ప్రతిపక్షాలకు చెందిన సభ్యులుగానీ పోడియం వద్దకు వచ్చి కూర్చోవడం, గోలచేయడం, గందరగోళాన్ని సృష్టించడం వంటి సందర్భాలు లేవు. కాని కాలక్రమేణా కొన్ని మార్పులు వచ్చి అలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం జరిగింది. కాని మీ ఆధ్వర్యం క్రింద నిర్వహించబడే ఈ పదవ శాసనసభలో గౌరవ సభ్యులు పోడియం వద్దకు వచ్చి గోలచేయడం, గందరగోళం సృష్టించడం, స్పీకర్ స్థానాన్ని ధిక్కరించడం, ఇష్టంవచ్చినట్లు మాట్లాడటం -

ఇలాంటివి జరగకుండా చూడాలని మనవిచేస్తున్నాను. మీరు సభను కంట్రోల్ చేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు మాట్లాడుతున్నది ఫెలిసిటేషన్ కోసమే కాబట్టి నేను ఇతర అంశాల లోకి వెళ్ళి ఎవరినీ నిందించదలచుకోలేదు. కాని కొన్ని సందర్భాలలో శాసనసభా వ్యవహారాల మంత్రివర్యులు ప్రతిపక్షం అంటే ఏమిటో, ప్రతిపక్ష నాయకుడు అంటే ఏమిటో అనే అంశాన్ని లేవనెత్తారు కాబట్టి మేము కూడా ఆ అంశాన్ని లేవనెత్తాలన్న అభిప్రాయం మాకు లేదు; కాని ఒక విషయం మీ దృష్టికి తేవలసిన అవసరం ఉందని భావిస్తూ చట్టాల విషయం మీ దృష్టికి తెస్తున్నాను. తమరు ఒకసారి చట్టాన్ని తెప్పించి చూడండి, మనకు పేమెంట్ ఆఫ్ సెలరీస్ అండ్ రిమూవల్ ఆఫ్ డిస్క్వాలిఫికేషన్స్ ఆక్ట్, 1953, ఉంది. The Act was amended subsequently in the year 1978. అందులో సెక్షన్ 12(బి) లో ప్రతిపక్షం అంటే ఏమిటో ప్రతిపక్ష నాయకుడంటే ఎవరో స్పష్టంగా నిర్వచింపబడి ఉంది. ఎవరుమాట్లాడినా ప్రతిపక్షం అంటే శాసనసభ సంఖ్యాబలంలో పదవ వంతు ఉండాలని మాట్లాడుతున్నారే తప్ప అలాంటి నిబంధన ఎక్కడాలేదని మనవిచేస్తున్నాను. కానిస్టిట్యూషన్‌లో కూడా అలాంటిది లేదు, లోక్‌సభ రూల్స్‌లో కూడా అలాంటి నిబంధన లేదు. మన శాసనసభకు సంబంధించినంతవరకూ చట్టం ఉంది. చట్టాలను గౌరవిస్తాం, అధికార దుర్వినియోగం చేయమని ముఖ్యమంత్రిగారు చెప్పారు, చాలా సంతోషం. He must stick on to what he has said in the Assembly. ఈ శాసనసభ వ్యవహారాలకు సంబంధించినంతవరకూ ప్రతిపక్షం అంటే ఏమిటో, ప్రతిపక్ష నాయకుడంటే ఎవరో, వారికి ఎలాంటి సౌకర్యాలు కలుగుజేయాలన్న విషయంలో స్పీకర్‌గారికే పరిపూర్ణమైన అధికారం ఉందన్న విషయాన్ని తమ దృష్టికి తెస్తున్నాను. ఇది ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారం కాదని మనవిచేస్తున్నాను. అభ్యుదయ భావాలతో పేద ప్రజానీకాన్ని ఉద్ధరింపజేసేందుకు కలిసికట్టుగా పనిచేయాలని ప్రభుత్వపక్షం వారు వెలిబుచ్చిన అభిప్రాయంతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాం. ఏ విధంగా అధికార దుర్వినియోగం జరుగుతోంది, ఏ విధంగా చట్టాలను ధిక్కరిస్తున్నారన్న విషయం గురించి తరువాత గవర్నరుగారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేటప్పుడు చెబుతాం, వాటి గురించి ఇప్పుడు చెప్పదలచుకోలేదు. I do not want to expose, I do not want to go into the details. Sir, you keep up the traditions and conventions already established by the previous Speakers and I hope that you will become one of the best Speakers of Andhra Pradesh Legislative Assembly. Thank you very much.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- అధ్యక్ష మహాశయా, 10వ శాసనసభ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకోబడి, ఆ పదవిని అలంకరించిన మీకు హృదయపూర్వకమైన శుభాభినందనలు తెలియజేస్తున్నాను. మీకు తెలియనిది కాదు, శాసన సభ అధ్యక్ష పదవిగాని, అదేవిధంగా పార్లమెంట్ అధ్యక్ష పదవిగానీ ఉన్నతమైన పదవి. ఆ మాటకువస్తే ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే అత్యంత ఉన్నతమైన స్థానం అది. ఒక్క మాటలో చెప్పాలంటే కోట్లాది ప్రజలయొక్క హృదయస్పందనకు కేంద్ర బింబం ఆ

స్థానం· దీనిని అంతటి మహత్తరమైన స్థానంగా, ప్రజల హృదయాంతరాలనుంచి వచ్చే టటువంటి అభిప్రాయాలకు, ఆకాంక్షలకూ రూపురేఖలు ఇచ్చే స్థానంగా భావించినట్లయితే తప్పకుండా ఆ స్థానాన్ని అలంకరించినవారికీ, ఆ స్థానానికి ఎదురుగా నిలబడి సంభాషించే వారికి గౌరవం , హుందాతనం ఉంటుంది· మన దేశంలోగాని, రాష్ట్రంలోగానీ ఇలాంటి ఉన్నతమైన స్థానాన్ని అలంకరించిన అధ్యక్షులు ఏర్పాటు చేసిన ఉన్నత సాంప్రదాయాలు ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తూ రాజకీయాలకు బలైపోయి శాసనసభలు హుందాతనాన్ని 11·10
కోల్పోతున్నాయి· చివరకు అధ్యక్షునికి వుండవలసిన గౌరవాన్ని గౌరవాన్ని కూడా ఆ·
కోల్పోతున్నాయి· చివరకు అధ్యక్షునికి వుండవలసిన గౌరవాన్నికూడా కించపరచే విధంగా వుండ కూడదు· ప్రజలదృష్టిలో శాసనసభ అంటే , సభాచర్చలు అంటే అత్యంత పవిత్రమైనటువంటివి ఒకవిధంగా హుందాతనం అయినటువంటివాటిని కూడా దిగజార్చడం, ప్రజలదృష్టిలో ప్రశ్నించ దగినవిగా తయారై యీ నేపథ్యములో వున్నప్పుడు ప్రజలు యీపద్ధతిలో శాసనసభపట్ల వారు అనేకానేకమైన ఆశలుపెట్టుకున్నారనే విషయాన్ని మరొక్కసారి మీకు గుర్తుచేస్తున్నాను· కాబట్టి, యీ శాసనసభ్యుడిగా, యీ శాసనసభలో నిర్వహించవలసిన బాధ్యతలను పాటించి నట్లయితే, వందసంవత్సరాల అనుభవంతో రూపొందించిన రాజ్యాంగనిబంధనలు కూడా క్షుణ్ణంగా అర్థంచేసుకుని పాటించినట్లయితే ఈ శాసనసభలో అధ్యక్షులవారికి, ఈ శాసనసభ మొత్తానికి తగిన హుందాతనం, తగినన్యాయం జరుగుతుందనే విషయం మీద్వారా సభ్యులందరికి మనవి చేస్తున్నాను· అందుకని, యీ ప్రత్యేక సందర్భంలో, మీకు శుభాభినందనలు చెప్పే సందర్భంలో, మిమ్మల్ని ఉద్దేశించి ప్రసంగించే సందర్భంలో గౌరవ శాసనసభ్యులకు, గౌరవ సభానాయకులు యిచ్చిన చక్కని సలహాను, ఆదర్శాన్ని, ఉద్దేశ్యాన్ని ఆచరణలో పెట్టే లక్ష్యంతో పూనుకోవాలి· అట్లాగేచేస్తే నిజంగానే యీనాడు మన ఆంధ్ర రాష్ట్ర శాసనసభకు, ఆంధ్ర దేశ ప్రజల మనసుల్లో వున్న ఉన్నత స్థానాన్ని, ఇంకా అత్యున్నతమైన, సగర్వ మైన గౌరవాన్ని, మన చరిత్రను మార్చి నూతన ఔన్నత్యాన్ని – సాధించబడేటటువంటిది అవుతుంది· ఆ గౌరవము మీకు దక్కుతుందని మనవిచేస్తున్నాను· యీనాడు శాసనసభ అధ్యక్షుల వారు యిచ్చేకొన్ని తీర్పులు కోర్టులలో కూడా చర్చించబడుతున్న సందర్భంలో, అధ్యక్షులు సభ్యులుగా మా పని నిర్వహించే కార్యక్రమాలపట్ల, తీసుకునే విజ్ఞత పట్ల ఆధారపడి ఉంటుంది· కాబట్టి, ఒకవిధంగా స్ఫురణగా గుర్తుచేస్తూ, మా చర్చల ఔన్నత్యం పైన మీ బాధ్యత, నిర్వహణ ఆధారపడి వుంటుందని మరొక్కసారి మనవిచేసు కుంటూ మీకు శుభాభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ డి· బుచ్చయ్య చౌదరి:– అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన సహచరులుగా తమరు యీరోజు యీ ఉన్నత స్థానానికి రావడం తూర్పుగోదావరి జిల్లా ప్రజలందరికి, మొత్తం ప్రజాప్రతినిధులందరికి ఎంతైనా గర్వకారణం· రాష్ట్రానికి చెందిన

శాసనసభలో ఈ రోజున గురుతరమైన బాధ్యతలు మీ భుజస్కంధాలపైన వున్నాయి. గతంలో అనేక ఉన్నతపదవులను మీరు అధిష్టించారు. ఉన్నత సంప్రదాయాలతో కొనసాగిన మీకు యీ భారము ఎక్కువ కాబోదని, నేను ఆశిస్తున్నాను. గత శాసనసభలో సమావేశాలలో జరిగిన అనేక దుస్సంఘటనలు యికముందు పునరావృత్తం కాబోవని, నూతన సంప్రదాయాలతో, భారత దేశంలోని శాసనసభలన్నింటికంటె కూడా అత్యున్నత ప్రమాణాలు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తమ సారథ్యంలో నడపగలరని ఆశిస్తున్నాను. ప్రజల సంక్షేమానికి కుల, మత, వర్గములకు అతీతముగా రాణించవలసిన అవసరాన్ని, నూతన సంప్రదాయలతో సభా సమావేశాలు జరుగగలవని ఆశిస్తున్నాను. ఏదైనాసరే, తమ అభిప్రాయాలు చెప్పడానికి గానీ, లేక తమ భావాన్ని వ్యక్తపరచడంలో గాని, సక్రమమైన విధానాలు పాటించాలి. దురదృష్టవశాత్తూ, గతంలో మైకులు విరగగొట్టడం, ఎన్నో బల్లలు పగులకొట్టడం జరిగింది. ఆ విధంగా తమ భావాన్ని వ్యక్తపరచడం అవుతుందనే విధానాలు యికముందు కొనసాగకుండా వుంటాయి అని భావిస్తున్నాను. అదే సంప్రదాయం అనుకుంటె, ఒక [illegible] అవుతుంది. ఈ సభ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేయగలదని ఆశిస్తున్నాను. శ్రీ ఎన్.టి. రామారావుగారు మనందరికి యిచ్చిన ఆదేశాలు కూడా మరొక సారి మనసులో వుంచుకుందాము. ప్రతిపక్షాలు, ప్రజా ప్రతినిధులను గౌరవించి వారు చెప్పే విషయాలను, సలహాలను తీసుకుని ప్రభుత్వ కార్యక్రమాలను నడవాలన్నదే మా ఉద్దేశ్యం. రాజకీయాలు, సిద్ధాంతాలు వేరు అయినా, ప్రజా సంక్షేమానికి సంబంధించి, వారియొక్క అభిప్రాయాలకు విలువ యివ్వాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. అదే విధంగా, మీకు మా అందరి సహాయ సహకారాలు అందిస్తామని, ఆ సందర్భంగా మీకు ప్రతిపక్ష సభ్యులందరు కూడా సహకారాన్ని అందిస్తారని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో అంతా కలిసికట్టుగా ఆలోచన చేస్తే మంచి కార్యాలు అమలు అవుతాయి. మీరు న్యాయ శాస్త్ర పట్టభద్రులు, సాంకేతికపరమైన సమస్యలను చక్కగా అధిగమించగలరు. దానికి మేము అండదండలు అందిస్తాము. యీసందర్భంగా మీకు అభినందనలు తెలియచేస్తున్నాను. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా మరింత ఆనందంగా వున్నది. మీరు ఉన్నత స్థానానికి రావడం నాకెంతో సంతోషంగా వున్నది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, తమరు పదవ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినందుకు నా హృదయపూర్వకమైన ధన్యవాదములు తెలియచేసుకుంటున్నాను. వెనుకబడిన వర్గాలకు చెందిన మీకు సభానాయకుడు, గౌరవ ముఖ్యమంత్రిగారు యీనాడు యీ అవకాశం కల్పించడం ఎంతో సంతోషంగా ఉంది. ఇంత చిన్న వయస్సులో అంత ఉన్నతమైన పదవిని అలంకరించడానికి అవకాశం ఇచ్చిన సందర్భలో వారికి కూడా నా యొక్క ధన్యవాదాలు మనస్ఫూర్తిగా తెలియచేస్తున్నాను. ఈనాడు నేను కూడా కొత్తగా శాసనసభకు ఎన్నుకోబడ్డాను. నాతోబాటుగా చాలా మంది శాసనసభ్యులకు అవకాశం దొరికింది. యీనాడు మాకు పదవులు ముఖ్యమంత్రిగారు యిచ్చారు. మా విధి విధానంలో సలహాలు, సూచనలు యివ్వాలని చెప్పి యీ సందర్భంలో మీకు మనవిచేస్తున్నాను. మీరు నిర్వహిస్తున్న పదవివల్ల నిజంగా వెనుకబడిన తరగతులవారికి సమాజంలో ఉన్నతమైన స్థానం దొరికింది. వెనుకబడిన వర్గాలవారికి సరైన అవకాశాలు దొరికితే వారు కూడా సేవ

చేస్తారు. వారియొక్క విధినిర్వహణలో కూడా తప్పనిసరిగా ప్రతిభను ప్రదర్శిస్తారని చెప్పి నమ్మకము, విశ్వాసము నాకువున్నది. మీరు రాబోయే కాలంలో నిర్వహించే బాధ్యత సమాజంలో ఉన్నటువంటి అట్టడుగువర్గాలకు ముఖ్యంగా వెనుకబడినవర్గాల వారందరికి కూడా సగర్వంగా చెప్పుకునే విధంగా వుంటుందని నేను యీ సందర్భంగా ఆశిస్తూ, మీ యొక్క విధులు ఎంతో చక్కగా నిర్వహిస్తారని, ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):– అధ్యక్షా, తమరు యీ పదవ శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు నేను తమకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను. అలాగే, యీ ప్రజాస్వామ్య ప్రక్రియలో శాసనసభ అనేది ప్రజల చేత ఏర్పడిన ఒక ఉన్నతమైన సంస్థయని నేను కొత్తగా చెప్పవలసినది కాదు. కాని, మంచిచెడ్డలను మనమే యీ సంస్థకు చేకూర్చేది; మనం, మన పరిస్థితే అనేది కూడా నేను మీకు చెప్ప వలసిన అవసరం లేదు. మీకు తెలుసు – ఎందుకంటె, ఇందులో ప్రధానంగా ఒక విషయం వున్నది. ఏమిటి అన్నప్పుడు – ప్రభుత్వపక్షం, అధికారపక్షం ఏది వున్నా ఆ అధికార పక్షం చేసే లోపాలు, తప్పులు చెప్పేపని పతిపక్షాలకు వుంటుంది. ప్రతిపక్షం ప్రభుత్వానికి ఒక కాపలా వుండె కుక్క లాంటిది – వాచ్‌డాగ్ అన్న మాట. అందుకని ప్రతిపక్షం ఏదైనా చెప్పినప్పుడు ప్రభుత్వపక్షం హుందాగా దాన్ని స్వీకరించి ఆ తప్పులను తిరిగి చేయకుండావుంటె అది రాణిస్తుంది. అది కాకుండా, తిరిగి ఇంకా రెండు తప్పులు చేస్తే అది రాణించకపోగా నష్టపోతుందని ప్రత్యక్ష నిదర్శనంగా చూశాము. అట్లాగే నేను మరొక సందర్భంగా మంత్రులను తమద్వారా అభ్యర్థిస్తున్నాను. ప్రభుత్వ పక్షాన అధికారులందరూ తీసుకునేటటువంటి అవినీతి కార్యక్రమాలు ఏవైనా చెప్పినప్పుడు ప్రభుత్వం వెనకేసుకుని, దానికి ఎలాంటి విచారణకు సిద్ధం కాకపోవడం, ఇదివరకు శాసనసభలో వాదోపవాదాలు రావడం అసలు యిటువంటివి ఎక్కువ భాగం శాసనసభ కార్యక్రమాలను ఆటంకపరచిన సందర్భాలు వున్నాయి. అందువలన అలాకాకుండా, ప్రజాధనం కొల్ల బోతున్నప్పుడు, దాన్ని ప్రతిపక్షాలు ఎత్తిచూపినప్పుడు, ఆ ఎత్తిచూపిన అంశంపైన విచారణ జరిపి సరియగు చర్యతీసుకునే బాధ్యత అధికారపక్షం పైన వుంటుంది. అధికారపక్షం స్వచ్ఛందంగా దీనిని స్వీకరించినప్పుడు సభాసమయం వృథా అయ్యే అవకాశాం తక్కువగా వుంటుందనేది నేను ప్రధానంగా మనవిచేస్తున్నాను. అధ్యక్షా, తమకు కూడా తెలుసు. కొన్నిసందర్భములలో తమకు తలనొప్పి తెప్పించే సంఘటనలు జరుగుతూ వుంటాయి. అటు వంటి సందర్భాలలో అధికారపక్షం, ప్రతిపక్షం అనే తేడాలు చూపకుండా, అవినీతి దృష్ట్యా దాన్ని ఖచ్చితంగా విచారణ జరిపి, చేసిన సంఘటనలు, ఉదాహరణలు గతంలో వున్నాయి. ఏదయినా అవనీతి ఆరోపణ వచ్చినప్పుడు, మనం వెంటనే విచారించి, మంచిచెడ్డలు తేల్చి ప్రజల దృష్టికి తీసుకువచ్చినప్పుడు అధికారపక్షం మీద నింద లేకుండా పోతుంది. అలా కాకుండా ఆ అవనీతిని సమర్థించనప్పుడు అనేక సమస్యలు తలెత్తుతాయనేది తమకు తెలియనిది కాదు. ప్రతిపక్షాల విషయంలో ఒక మాట చెబుతాను. మనం ప్రజలకొరకు, ప్రజలచేత ఎన్నుకొనబడిన వారము కనుక, ప్రజలచేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన వారము కనుక, ఈ శాసనసభ ప్రజా సమస్యల చర్చకు వేదిక అయినప్పుడు, ప్రతిపక్షాలకు తమరు

ఎక్కువ సమయం కేటాయించవలసిన అవసరం వుంటుంది. ప్రజా సమస్యలు ఎత్తి చూప వలసిన బాధ్యత ప్రతిపక్షాలకు ఎక్కువగా ఉంటుంది. కనుక తమరు ఈ అంశాన్ని కూడా పరిగణనలోనికి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అధికారపక్షం అందుకు సహకరించినప్పుడు సభ ప్రశాంతంగా జరగడానికి అవకాశం వుంటుంది. పదవ శాసన సభ ఆదర్శప్రాయంగా నడుస్తుందనే అభిప్రాయంతో నేను వున్నాను. మైనారిటీ, మెజారిటీ అనే ప్రశ్నను కొందరు గౌరవసభ్యులు లేవనెత్తారు. మెజారిటీ అంటే కావాలంటే వచ్చేది కాదు, వద్దంటే పోయేదీ కాదు. ఎప్పుడు ఎవరికి ఎంత మెజారిటీ ఇవ్వాలనేది ప్రజలే నిర్ణయిస్తారు. ఆ విధంగా ప్రజలు మాత్రమే తీర్పు చెప్పగలరు. మన ఇష్టాయిష్టాల మీద ఈ అంశం ఆధారపడి లేదనేది మనమంతా తెలుసు కోవలసిన అవసరం వుంది ఇక్కడ మన రాష్ట్రంలోనే కాకుండా, భారతదేశం మొత్తం మీద మనం ఎన్నో తీర్పులు చూస్తూ వున్నాము. ఈ తీర్పుల దృష్ట్యా ప్రజాస్వామ్యం విషయంలో ప్రజలు పరిణతి చెందారనేది స్పష్టంగా తెలుస్తూ వుంది. మేధావుల దృష్టికి, పత్రికల దృష్టికి కూడా అందనంత పరిణతిని సామాన్యప్రజలు పొందారనేది మనం గమనం లోనికి తీసుకోవలసిన అవసరం వుంది. అందువల్ల ప్రజా సమస్యలను సక్రమంగా ప్రతి బింబించి, వారి సమస్యలకు పరిష్కారాలను కనుగొనగలిగిన మేరకు, ప్రజల అభిమతం మనపైన వుంటుందనేది తమ దృష్టికి తీసుకువస్తున్నాను. తమరు సభాపతిగా ఎన్నికైనందుకు తమకు అభినందనలను తెలియచేస్తున్నాను. మరొకటి – కులం, మతం అనే సమస్య రాకూడదు. ఏ వర్గం నుండి ఎన్నిక అయినా, ఏ కులం వారం అయినప్పటికీ, ఒకసారి ఎన్నికయిన తరువాత మనం ఆంధ్రరాష్ట్రం అంతటికీ ప్రతినిధులం. ఆంధ్ర దేశంలోని ప్రజానీకం అంతటికీ మనం ప్రతినిధులం అనే అభిప్రాయం మనలో వుండాలి. అన్ని కులాలు, మతాల వారికి మనం ప్రతినిధులం. ప్రధానంగా ఎక్కడయితే అన్యాయం జరుగుతుందో, దాన్ని పోగొట్టి ఆ స్థానంలో న్యాయం చేకూర్చడానికి ప్రజాప్రతినిధులుగా మనం కృషిచేయవలసిన అవసరం, ఎల్లప్పుడు ఆ భావన కలిగివుండవలసిన అవసరం ఉంది. దానీ ప్రకారం తమరు మమ్ములను అందరినీ సవ్యమైన మార్గంలో నడిపించడానికి కృషి చేయాలని మనవిచేస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమరికి ధన్యవాదాలను సమర్పిస్తూ, తమకు మరొకసారి అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:– చాలామంది సభ్యులు మాట్లాడవలసి వున్నందున, ఎక్కువ సమయం తీసుకోకుండా, వీలైనంత త్వరగా ముగిస్తే బాగుంటుంది.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:– అధ్యక్ష మహాశయా, పదవ శాసనసభకు తమరిని ఏకగ్రీవంగా సభాపతి పదవికి ఎన్నుకున్నందుకు నాయొక్క హృదయపూర్వక అభినందనలను తెలియజేస్తున్నాను. అంతేకాకుండా, తూర్పుగోదావరి జిల్లాలోని వెనుకబడినవర్గాలనుండి తమరిని ఎంపిక చేసినందుకు మన సభానాయకులు డాక్టర్ నందమూరి తారకరామారావుగారికి మా అందరి తరఫున, మా జిల్లా తరఫున ధన్యవాదములు తెలుపుకుంటున్నాను. ఎంతో అనుభవజ్ఞులైన తమరిని సభాపతి పదవి అనే ఉన్నత పదవికి ఎన్నుకున్నందున, సభా గౌరవం

కాపాడతారని మేము ఆశిస్తున్నాము. ఈ జిల్లా నుండి తమరు నాలుగుసార్లు శాసనసభ్యునిగా ఎన్నిక కావడమే కాకుండా, 1983 నుండి కూడా తమరు చక్కటి పోర్ట్‌ఫోలియోలను నిర్వ హించారు. సహకారశాఖ, మునిసిపల్‌శాఖ, హౌసింగ్‌శాఖ, న్యాయశాఖలను తమరు నిర్వ హించారు. న్యాయశాస్త్ర కోవిదులైన తమరిని ఈపదవికి ఎంపికచేయడం ఎంతోముదావహం. ఇంత చిన్నవయస్సులో సభాపతి పదవికి ఎంపికకావడం అనేది, శాసనసభ చరిత్రలోనే ప్రథమం అయినందున నాకుఎంతో ఆనందంగావుంది. నాకెకాదు, మాజిల్లావాసులందరికి ఆనందంగా వుంది. 1983నుండి నేనుకూడా శాసనసభలో తమతో కలిసిపనిచేశాను. నేనుకూడా 4సార్లుగా శాసనసభ్యునిగా తూర్పుగోదావరి జిల్లానుండి ఎన్నికఅయినాను. అధికారపక్షంలోను, ప్రతి పక్షంలోను తమరిపాత్ర, తమరునిర్వహించిన చక్కటిపాత్ర ప్రజలందరికి తెలుసు. ప్రజా సంక్షేమంపట్ల తమరికి చక్కటిఅవగాహనవుంది. అటువంటి వ్యక్తిని సభాపతిపదవికి ఎంపిక చేసి నందుకు మా జిల్లా ప్రజల తరపున మిమ్మల్ని అభినందిస్తున్నాను. సభానాయకుడిని మరొకసారి అభినందిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూర్):— అధ్యక్షా, పదవ శాసనసభకు ఏక గ్రీవంగా ఎన్నిక అయినందుకు తమరిని అభినందిస్తూ, సభ్యులకు ఒక మనవిచేయదలచు కున్నాను. దయచేసి శాసనసభను బహిరంగసభ చేయవద్దు. బహిరంగసభ చేయకుండా, సామాన్య ప్రజల ప్రయోజనాలను పరిరక్షించే విధంగా ఈ సభను నడపవలసిందిగా కోరు తున్నాను. మీకు ఈ సందర్భంగా ఒక విషయం విన్నవించదలచుకున్నాను. An impression is gaining ground in the society that this Assembly is not discussing the problems of the less privileged people of the society. ఈ అభిప్రాయం బయటకు వస్తూ వుంది. పెద్దలు చెప్పిన ప్రసంగాలను విన్నాను. నేను కూడా ఆరవ శాసనసభలో, ఏడవ శాసనసభలో సభ్యునిగా వున్నాను. మీతో బాటుగా ఏడవ మరియు తొమ్మిదవ శాసనసభలో పనిచేసే అవకాశం కలిగింది. సామాన్య ప్రజల సమస్యలను ఈ శాసనసభ చర్చించే విధంగా తమరు చేస్తారని నేను ఆశిస్తున్నాను. ఉన్నతమైన సాంప్రదాయాలను పరిరక్షించుకుంటూనే, క్రొత్త సాంప్రదాయాలను కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రవేశపెట్టి, సామాన్య ప్రజల ప్రయోజనాలను రక్షించాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేసు కుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):— అధ్యక్షా, మీరు ఈ పదవ శాసనసభకు సభాపతిగా ఎన్నికయినందుకు నేను మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. మిమ్మలను ప్రతిపాదించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా అభినందనలు తెలియ చేస్తున్నాను. 8, 9, 10వ శాసనసభలో మీతోపాటు నేను కూడా శాసనసభ్యునిగా ఉన్నందుకు గర్వపడుతున్నాను. మంత్రిగా, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా మీకు చాలా అనుభవం వుంది. అధికారపక్ష సభ్యునిగా, మంత్రిగా, ప్రతిపక్ష సభ్యునిగా మీరు ఎంతో హుందాగా శాసనసభలో ఉన్నారు. మిమ్ములను అభినందిస్తూ, ప్రత్యేకంగా మీకు ఒక విషయాన్ని చెప్పదలచుకున్నాను. అధికారపక్షంగా పెద్ద మెజారిటీతో గెలిచారు. ఇటు

కాపాడతారని మేము ఆశిస్తున్నాము. ఈ జిల్లా నుండి తమరు నాలుగుసార్లు శాసనసభ్యునిగా ఎన్నిక కావడమే కాకుండా, 1983 నుండి కూడా తమరు చక్కటి పోర్ట్‌ఫోలియోలను నిర్వహించారు. సహకారశాఖ, మునిసిపల్‌శాఖ, హౌసింగ్‌శాఖ, న్యాయశాఖలను తమరు నిర్వహించారు. న్యాయశాస్త్ర కోవిదులైన తమరిని ఈపదవికి ఎంపికచెయడం ఎంతోముదావహం. ఇంత చిన్నవయస్సులో సభాపతి పదవికి ఎంపికకావడం అనేది, శాసనసభ చరిత్రలోనే ప్రథమం అయినందున నాకుఎంతో ఆనందంగావుంది. నాకేకాదు, మాజిల్లావాసులందరికి ఆనందంగా వుంది. 1983నుండి నేనుకూడా శాసనసభలో తమతో కలిసిపనిచేశాను. నేనుకూడా 4సార్లుగా శాసనసభ్యునిగా తూర్పుగోదావరి జిల్లానుండి ఎన్నికఅయినాను. అధికారపక్షంలోను, ప్రతిపక్షంలోను తమరిపాత్ర, తమరునిర్వహించిన చక్కటిపాత్ర ప్రజలందరికి తెలుసు. ప్రజా సంక్షేమంపట్ల తమరికి చక్కటిఅవగాహనవుంది. అటువంటి వ్యక్తిని సభాపతిపదవికి ఎంపిక చేసినందుకు మా జిల్లా ప్రజల తరఫున మిమ్మల్ని అభినందిస్తున్నాను. సభానాయకుడిని మరొకసారి అభినందిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూర్):– అధ్యక్షా, పదవ శాసనసభకు ఏక గ్రీవంగా ఎన్నిక అయినందుకు తమరిని అభినందిస్తూ, సభ్యులకు ఒక మనవిచేయదలచు కున్నాను. దయచేసి శాసనసభను బహిరంగసభ చేయవద్దు. బహిరంగసభ చేయకుండా, సామాన్య ప్రజల ప్రయోజనాలను పరిరక్షించే విధంగా ఈ సభను నడపవలసిందిగా కోరు తున్నాను. మీకు ఈ సందర్భంగా ఒక విషయం విన్నవించదలచుకున్నాను. An impression is gaining ground in the society that this Assembly is not discussing the problems of the less privileged people of the society. ఈ అభిప్రాయం బయటకు వస్తూ వుంది. పెద్దలు చెప్పిన ప్రసంగాలను విన్నాను. నేను కూడా ఆరవ శాసనసభలో, ఏడవ శాసనసభలో సభ్యునిగా వున్నాను. మీతో బాటుగా ఏడవ మరియు తొమ్మిదవ శాసనసభలో పనిచేసే అవకాశం కలిగింది. సామాన్య ప్రజల సమస్యలను ఈ శాసనసభ చర్చించే విధంగా తమరు చేస్తారని నేను ఆశిస్తున్నాను. ఉన్నతమైన సాంప్రదాయాలను పరిరక్షించుకుంటూనే, క్రొత్త సాంప్రదాయాలను కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రవేశపెట్టి, సామాన్య ప్రజల ప్రయోజనాలను ఉ రక్షించాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియచేసు కుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. దామోదర్‌రెడ్డి (తుంగతుర్తి):– అధ్యక్షా, మీరు ఈ పదవ శాసనసభకు సభాపతిగా ఎన్నికయినందుకు నేను మనస్పూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. మిమ్ములను ప్రతిపాదించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా అభినందనలు తెలియ చేస్తున్నాను. 8, 9, 10వ శాసనసభలో మీతోపాటు నేను కూడా శాసనసభ్యునిగా ఉన్నందుకు గర్వపడుతున్నాను. మంత్రిగా, పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ ఛైర్మన్‌గా మీకు చాలా అనుభవం వుంది. అధికారపక్ష సభ్యునిగా, మంత్రిగా, ప్రతిపక్ష సభ్యునిగా మీరు ఎంతో హుందాగా శాసనసభలో ఉన్నారు. మిమ్ములను అభినందిస్తూ, ప్రత్యేకంగా మీకు ఒక విషయాన్ని చెప్పదలచుకున్నాను. అధికారపక్షంగా పెద్ద మెజారిటీతో గెలిచారు. ఇటు

ప్రతిపక్షంలోకూడా 26 మంది శాసనసభ్యులు గెలిచారు. ఈ సభలో శాసన సభ్యులుగా మేము కూడా ఉన్నాము. మాకు కొన్ని స్వంత అభిప్రాయాలున్నాయి. ఇదివరకు అధికార పక్షంలో ఉన్న వారు, ఈనాడు ప్రతిపక్షంలోకి వచ్చారు. ప్రతిపక్షంలో గల వారు అధికారపక్షంలోకి వచ్చారు. మీకూ, మాకూ కూడా చాలా బాధ్యత ఉంది. ఈ రోజు ప్రతి పక్షంలో కూర్చున్న పార్టీ వారు అధికారంలో ఉండి ఎన్నో పాపాలు చేసి, అవినీతి కార్యక్రమాలు చేశారు. ప్రజలు మొన్న ఎన్నికలలో వాటిని బయటపెట్టారు. ఒక పాపాల భైరవుడు మాత్రం ఈ సభలో ఉన్నారు. ఈ అవినీతి కార్యక్రమాలు, పాపాలు బయట పెట్ట డానికి మాకు చాలా అవకాశాలు మీరు ఇవ్వాలి. వాటిని బయటపెట్టడానికి సిద్ధంగా వున్నాము. మాకు ఎక్కువ అవకాశం ఇవ్వాలి. తెలంగాణా సమస్యలు చాలా వున్నాయి. ఇది వెనుకబడిన ప్రాంతం, మెట్టప్రాంతం. ఈ సమస్యలు ప్రస్తావించడానికి ఎక్కువ సమయం కావాలి. సీట్ల కేటాయింపులో కూడా ప్రతీసార్ మాకు వెనక్కి వచ్చేట్లు ఉన్నాయి. మేము సీనియర్ శాసనసభ్యులము. సీట్ల కేటాయింపులో తగిన న్యాయం చెయ్యాలి. ఈ శాసన సభలో గల వారికి ప్రాణరక్షణ, వారి కుటుంబాలకు ప్రాణరక్షణ కల్పించవలసిన బాధ్యత మీ పైన చాలా ఉంది. ఎవరికి ప్రాణభయం ఉందో, వారికి ప్రాణరక్షణ కల్పించాలని మిమ్మల్ని కోరుతూ ఈ అవకాశం కల్పించినందుకు మీకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, ఈ పదవ శాసనసభకు తమరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మా అందరికీ చాలా సంతోషదాయకం. ముఖ్యంగా వెనుకబడిన తరగతుల నుంచి మిమ్మల్ని ఎన్నుకుని, ఈ రాష్ట్రంలో ఈ వర్గానికి పెద్ద పీట వేశారు ముఖ్యమంత్రిగారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. బహుశా 7వ శాసనసభలో కూడా ఒక వెనుకబడిన వర్గాల నాయకుడికి అధ్యక్ష స్థానాన్ని కేటాయించిన ఘనత శ్రీ ఎన్.టి. రామారావుగారికే దక్కింది. మళ్లీ ఈ నాడు ఈ 10వ శాసనసభలో వెనుకబడినవర్గాల వ్యక్తిగా, అతి చిన్న వయస్సుగల మిమ్మల్ని అధ్యక్ష స్థానానికి ఎంపిక చేసిన వారికీ, అట్లాగే ఈ శాసన సభలో వున్న ఇతర రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించిన వారికీ ఈ సందర్భంగా అభినందనలు తెలియచేస్తున్నాను. ముఖ్యంగా మీరు 7వ శాసనసభ నుంచీ 10వ శాసనసభ వరకూ ఎన్నిక్క, మంత్రిగాను, పబ్లిక ఎకౌంట్స్ కమిటి ఛైర్మనగానూ మరు నిర్వహించిన, చూపిన చొరవ ప్రశంసనీయము. అయితే ఈ సందర్భంగా తమరికి నేను విజ్ఞప్తి చేస్తున్నది ఒకటే. ఈ రాష్ట్ర శాసన సభకు గతంలో ఎందరో మహానుభావులు అధ్యక్ష స్థానాన్ని అలంకరించి ఉన్నారు. వారు ఉన్నత సాంప్రదాయలను, విశిష్టమైన సాంప్ర దాయాలను పాటించారు. ఆ సాంప్రదాయాల ఒరవడిలో, వారి ఆశయాలను మరువకుండా, ఈ సభా సాంప్రదాయాలను, గౌరవాన్ని పరిరక్షించడంలో మీరు కృతకృత్యులవుతారనడంలో మాకు ఎటువంటి సందేహం లేదు. ఈ సందర్భంలో పెద్దలు చాలా మంది మాట్లాడారు. ఈ సభ అన్ని రాజకీయ పార్టీలకూ వేదిక. ఇక్కడ మెజారిటీ, మైనారిటీ అనే సమస్య కానే కాదు. సభ్యుల మనోభావాలను, ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తున్నప్పుడు, మెజారిటీ, మైనారిటీ అనే ఆలోచన లేకుండా సమానమైన తీర్పులు వస్తాయని నేను మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం ముందున్న అనేకమైన సంక్షేమ పథకాలను, అభివృద్ధి పథకాలను

అమలుచేయవలసి వుంది. అవన్నీ చట్టరూపంలో రూపం దాల్చేటప్పుడు అందరి అభిప్రాయా లను పరిగణనలోనకి తీసుకుని, విశిష్టమైన పద్ధతిలో ఆ చట్టాలను నెలకొల్పేట్లుగా మీ చర్యలు ఉంటాయని ఆశిస్తున్నాను. అంతేకాకుండా ఈ రోజు భారతదేశంలో అనేక రాష్ట్రా లున్నాయి. అధ్యక్ష స్థానం నుంచి వెలువడిన తీర్పులు కానీ, మనం చేస్తున్న చట్టాలు కాని న్యాయస్థానంలో సవాలు చెయ్యబడుతున్నాయి, ప్రశ్నించబడుతున్నాయి. ప్రజా స్వామ్యంలో ఈనాడు ప్రజలు నిలదీస్తున్నారు. రాజకీయ నాయకులపట్ల ప్రజల విశ్వాసం రోజు రోజుకూ తగ్గిపోతున్న ఈ రోజులలో మీరు ఈ అధ్యక్ష స్థానానికి వచ్చారు. ద్విగుణీకృత ఉత్సాహంగా మీ పాత్ర నడిపించవలసి ఉంది. మీ మేధస్సును బాగా ఉపయో గించవలసిన అవసరముంది. మళ్ళీ చట్ట సభలకుండే గౌరవాన్ని కాపాడి, ఒక చక్కటి ఇంప్రెషన్‌ను కలుగచేయవలసిన అవసరం 10వ శాసనసభా సభ్యులందరికీ, అన్ని పార్టీలకూ ఈ రోజున ఉందని తమద్వారా మనవిచేసుకుంటూ, అందరి మనోభావాలనూ తమరు గుర్తించి, సమాజంలో గల అన్ని వర్గాలకూ ఉపయోగించాలని ఆలోచనతో చేస్తున్న చట్టాలు పరిరక్షించబడతాయని ఆశిస్తూ, వెనుకబడినవర్గాలకు పెద్ద పీట వేసిన ముఖ్య మంత్రిగారికి తమద్వారా ధన్యవాదాలు తెలియచేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

జైహింద్

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, తమరు పదవ శాసనసభకు ఏక గ్రీవంగా ఎన్నికయినందుకు మా పార్టీ తరఫునుంచి మీకు అభినందనలు తెలియచేస్తున్నాను. అంతేగాక ప్రజాస్వామ్యాన్ని, క్రమ శిక్షణను పాటించే విధంగా సమర్థవంతంగా ఈ శాసన సభలో తమరు పనిచేస్తారని మాకు సంపూర్ణంగా విశ్వాసం ఉంది. అంతేగాక మనం ఉన్నత మయిన, పవిత్రమైన రాజ్యాంగాన్ని మన భారత దేశంలో రూపొందించుకున్నాము. ఆ రాజ్యాంగాన్ని సమర్థవంతంగా మన దేశ ప్రజలకు, మన రాష్ట్ర ప్రజలకు అనుగుణంగా దానిని అందించేందుకు మీరు సమర్థవంతంగా ఇప్పుడు పని చేస్తారని మేము సంపూర్ణ విశ్వాసంతో ఉన్నాము.

రెండవది - అవినీతి ఈ స్థాయిలో జరిగినా ఆ అవినీతిని మన గౌరవ శాసన సభ్యులు మీ దృష్టికి తీసుకువస్తే దానిపైన స్పందించి ఆ అవినీతిని నిర్మూలించడానికి మీరు ముఖ్య మైన పాత్రవహించాలని మీతో ప్రార్థిస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో ప్రజా సమస్యలు ఎన్నో వున్నాయి. వాటిని పరిష్కారం చేయడంలో ముఖ్యమైన పాత్రను మన శాసనసభ్యులు వహించవలసిన బాధ్యత ఉంది. అందుకని ప్రజాసమస్యలు పరిష్కారం చేయడానికి పేద వర్గాల, బలహీనవర్గాల యొక్క అభ్యున్నతికి వారి శ్రేయస్సుకు, వారిపై అత్యాచారాలు ఏ ప్రాంతంలో జరిగినా వాటిని అరికట్టడానికి మేము మాతోబాటు మీరు ముఖ్యమైన పాత్ర వహించి ధైర్యంగా ఎదుర్కొనవలసిన అవసరం ఉందని నేను ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రంలో ఎన్నో సమస్యలున్నాయి. ఆ సమస్యలను పరిష్కారం చేయడానికి మనం అందరం ఏక పక్షంగా ప్రతిఘటించి సమస్యలను స్పష్టం కావించాలి, రాష్ట్రాభివృద్ధికి మీకు మేము స్వయంగా చెప్పవలసిన అవసరం ఉంది. అందుకు ఈనాడు పార్టీరహితంగా ఈ అసెంబ్లీలో పని చేయవలసిన బాధ్యత ఉంటుంది. ఈ శాసనసభను కాపాడవలసిన బాధ్యత

మన శాసనసభ్యులపైన ఉంటుంది. మన పైనపెద్ద బాధ్యత ఉంటుంది. దానిని శక్తివంతంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి, ఇతర శాసనసభలకు ఆదర్శవంతంగా మార్గదర్శకంగా మన ఆంధ్రప్రదేశ్‌ను చూపించవలసిన బాధ్యత ఉంది. ఈ అవకాశం నాకు కలిగించినందుకు మీకు కృతజ్ఞతావందనములు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు:– అధ్యక్షా, ఇది పదవ శాసనసభ. ఈ పదవ శాసనసభకు తమరు యునానిమస్‌గా ఎన్నిక కావడంపట్ల అభినందనలు తెలియజేస్తున్నాను. ఇంతవరకూ అయిన 9 శాసనసభలకు పెద్దలు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, శ్రీ బి.వి. సుబ్బారెడ్డి లాంటి ప్రముఖులు 13 మంది స్పీకర్లుగా పనిచేశారు. 14వ స్పీకర్‌గా ఈనాడు ఈ పదవ శాసనసభకు అధిపత్యంవహించడం చాలా బాధ్యతతో కూడుకున్న విషయం. వెనుకబడిన తరగతులకు చెందిన తమరిని ఎంతో అత్యున్నతమైన ఈ పదవికి అర్హులను చేసిన తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్.టి. రామారావుగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ శాసనసభలో ముఖ్యంగా అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలుపరచ బోతున్నది. ప్రజలకు పనికి వచ్చే రెండు రూపాయల కిలో బియ్యం, సంపూర్ణ మద్యపాన నిషేధం లాంటి సమస్యలను, పథకాలను చక్కగా అమలుపరచడంలో సభ్యుల సహకారం ఎంతయినా అవసరం. ఈ పథకాల అమలులో ఈ రాష్ట్రంలో ఏ లోపాలు జరిగినా ఏ పార్టీకి సంబంధించిన శాసనసభ్యులయినా ప్రస్తావన చేస్తే వినడానికి మన నాయకులు శ్రీ ఎన్.టి. రామారావుగారు సుముఖంగా ఉన్నారని, మన అందరికి తెలుసు. ఈ శాసనసభను సద్వినియోగం చేసుకుని అందరి సలహాలను సామరస్యపూర్వకంగా వినిపించేలా చేసి ఈ ప్రభుత్వం యొక్క అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలుపరచడంలో తగిన ఆసక్తి చూపిస్తూ ప్రభుత్వానికి తగు సహాయం చేయడంలో తోడ్పడగలరని, అందుకు భగవంతుడు శక్తియుక్తులు ప్రసాదించాలని కోరుతున్నాను. నమస్కారం.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):– అధ్యక్షా, మహాశయా; మీరు ఈ పదవ శాసనసభకు అధ్యక్షతవహించినందుకు మీకు నా అభినందనలు. ముఖ్యంగా మీరు తూర్పు గోదావరి జిల్లానుంచి వచ్చారు. తూర్పు గోదావరి జిల్లాకు చాలా ట్రెడిషన్స్ ఉన్నాయి. స్వాతంత్ర్య సమరయోధులు ఎంతోమంది వున్నారు. సాంబమూర్తి, అయ్యదేవర కాళేశ్వర రావు, శ్రీ బి.వి. సుబ్బారెడ్డి, పిడతల రంగారెడ్డి ఈ పీఠం ఎక్కడం చాలా ఆనందించ వలసిన విషయం. ఏ ట్రెడిషన్స్ అయితే వారు అమలుపరచారో అవన్నీ కూడా ఆచరిస్తారని మీపైన మాకు సంపూర్ణమయిన విశ్వాసం ఉంది. ముఖ్యంగా ఈ శాసనసభలో సి.పి.ఐ. ద్విపాత్రాభినయం చేయవలసి ఉంది. రెండు పాత్రలు యాక్టు చేయాలి. ఒకటి మిత్రపక్ష హోదాలో, రెండవది కన్‌స్ట్రక్టివ్ అపోజిషన్‌గా యాక్టు చేయాలి. ప్రతిపక్షంలో ఉన్నా మిత్రపక్షంగా ఒక ప్రక్క ప్రభుత్వాన్ని కాపాడుతూనే రెండవ ప్రక్క ప్రభుత్వంలో జరుగు తున్న అవినీతి, అధికారులలో ఉన్న అవినీతిని ప్రజాసంక్షేమానికి భిన్నమైన చర్యలను. ఈ అసెంబ్లీలో మీద్వారా వారి దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. దానిని మా మిత్రులు సభ ద్వారా స్వీకరిస్తారని ఆశిస్తున్నాను. ముఖ్యంగా కాంగ్రెస్ పక్షంవారు మైనారిటీలో ఉన్నప్పటికీ 1972లో నేను ఎలక్టు అయినప్పుడు ఇదే పరిస్థితి ఆనాడు కూడా ఉంది.

ఆనాడు పెద్ద అపోజిషన్ లేదు. ప్రతిపక్ష గ్రూపులు ఉన్నాయి. అయినప్పటికీ సుబ్బారెడ్డిగారు కాని పిడతల రంగారెడ్డిగారు కాని దశరథరామిరెడ్డిగారు కాని ప్రతిపక్షానికి సక్రమమైన టైము ఇస్తూ, అడ్వయిస్ చేస్తూ అద్భుతంగా అసెంబ్లీ ప్రొసీడింగ్స్ జరపడం జరిగింది. అవన్నీ దృష్టిలో పెట్టుకుని సభను నడుపుతారన్న పూర్తి విశ్వాసం నాకు ఉంది. ఈ సందర్భంగా మీకు మనవిచేసేది – మన సభా నాయకులు రామారావుగారు చెప్పినట్లుగా, ప్రతిపక్షానికి మరియు మిత్రపక్షమైన ప్రతిపక్షనాయకులకు ఎక్కువ టైమ్ కేటాయించినట్లయితే, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజాహిత కార్యక్రమాలు గురించి ఈ సభలో చర్చించేందుకు, ఆయా కార్యక్రమాలు సక్రమంగా జరగడానికి మన అసెంబ్లీ ఎంతో సహాయపడుతుందని, అందుకు మీరు మీ సంపూర్ణ సహకారం ఇస్తారని భావిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):– అధ్యక్షా, పదవ రాష్ట్ర శాసనసభకు మీరు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

అధ్యక్షా, మీరు మితభాషి. ఇంతవరకు ఎన్నికైన శాసనసభాపతుల్లో మీరు పిన్న వయస్కులు. తక్కువగా మాట్లాడే అలవాటు ఉన్నవారు. మంత్రిగా, శాసనసభ్యులుగా మీకు పరిపాలన అనుభవం ఉంది. అటువంటి వ్యక్తిత్వం ఉన్న మీరు ఈ పదవ శాసనసభకు సభాపతిగా ఎన్నికకావడం చాల ఆనందదాయకం. అధ్యక్షా, మనమందరం ప్రజలకు చక్కటి పరిపాలన అందించవలసి ఉంది. ప్రభుత్వపరంగా అవకతవకలు జరుగకుండా చక్కటి పరిపాలన అందివ్వాలంటే, ప్రతిపక్షం చక్కటి పాత్రను పోషించవలసి ఉంది. ప్రభుత్వ పరిపాలనలో తప్పొప్పులు, అన్యాయాలు లేదా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉండే విధంగా పరిపాలన సాగాలంటే, మీరు ప్రతిపక్షానికి తగినంత అవకాశం, తగినంత ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరం ఉంది. నిన్నటివరకు కాంగ్రెస్‌పార్టీ అధికారపక్షంలో ఉంది. కాని ఈ రోజు ప్రజల తీర్పు మేరకు మేము ఇక్కడ ప్రతిపక్షంలో కూర్చోవలసి వచ్చింది. అది ప్రజా తీర్పు. అయినప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి వచ్చిన స్థానాలు తక్కువ అయినప్పటికీ, ఒక కోటి, నాలుగు లక్షల చిల్లర ఓట్లు మా పార్టీ పొందగల్గింది. అందువల్ల మా పార్టీ మీద ప్రతిపక్ష పాత్ర పోషించవలసిన గురుతర బాధ్యత ఉంది. ఈరోజు కాకపోయినా, రేపు అయినా మేము అక్కడ కూర్చోవలసిన వాళ్ళమే. అందుకోసమే మా మీద గురుతర బాధ్యత ఉంది. ప్రభుత్వంలో జరిగే అవకతవకలను మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చే బాధ్యత మాపై ఉంది. అదే విధంగా ప్రభుత్వానికి సలహాలు కూడ మేము ఇవ్వవలసి ఉంటుంది. మేము ప్రతిపక్షంగా చక్కటి పాత్రను పోషిస్తేనే, మీరు తప్పులు లేకుండా పరిపాలనను కొనసాగిస్తారు. కాబట్టి, సభా నాయకులు చెప్పిన మాదిరిగా, నిష్పక్షపాతంగా ప్రతిపక్షాలకు టైమ్ ఇచ్చి, ప్రజా

సమస్యలను ఈ సభ దృష్టికి వచ్చేందుకు అవకాశం ఇస్తారని భావిస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, 1983వ సంవత్సరం నుండి నేటివరకు ఈ శాసనసభలో మీరు అనేక ఉన్నత పదవులు అలంకరిస్తూ, విశిష్టమైన అనుభవం కల్గిన మీరు ఈ రోజున ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు ముందుగా మీకు నాయొక్క హృదయపూర్వక అభినందనలు.

అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ నాయకులు, పూజ్యులు, పెద్దలు శ్రీ నందమూరి తారకరామారావుగారు మీ మీద ఉంచినటువంటి విశ్వాసాన్ని మీరు సంపూర్ణంగా నిజం చేస్తూ, ఈ ఆంధ్రరాష్ట్ర శాసనసభను దేశంలోకెల్ల అదర్శవంతమైన శాసనసభగా మేము ఆ స్థానంలో ఉండి తీర్చిదిద్దుతారని ఆశిస్తున్నాను. ఈనాడు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తూ సెలవు తీసు

శ్రీ కె. శ్రీహరి:- గౌరవ శాసనసభాపతిగారు, మీరు పదవ రాష్ట్ర శాసనసభకు ఏకగ్రీవంగా ఎన్నికకాబడినందున హృదయపూర్వక అభినందనలు తెలియచేసుకొంటున్నాను.

అధ్యక్షా, మన పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారు రాష్ట్ర దేశ రాజకీయాలలో నూతన రాజకీయ ఒరవడిని, నూతన రాజకీయ సంస్కృతిని నెలకొల్పాలనే ఉద్దేశ్యంతో ఎంతో మంది కొత్త వారికి అవకాశాలు ఇచ్చారు. ఆ విధంగా వారి ఆశీర్వచనాలతో మేము మొట్టమొదటిసారిగా శాసనసభకు రావడం జరిగింది. శాసనసభ కార్యకలాపాల నిర్వహణ మరియు నిబంధనలపట్ల మాకు పూర్తి, సరైన అవగాహన కల్గేందుకు మీ యొక్క సూచనలు, సలహాలు మీకు అందించవలసిందిగా కోరుతున్నాను. వానిని మీరు పరిగణనలోకి తీసుకొని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి జరిగే చర్చలలో, ప్రజా సంక్షేమ కార్యక్రమాల యొక్క చర్చలలో మాకు సముచితమైన అవకాశాన్ని కల్పిస్తారని ఆశిస్తూ, మీకు మరొకసారి హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. పెదరత్తయ్య:- అధ్యక్షా, పదవ శాసనసభకు మీరు స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు మీకు నా అభినందనలు తెలుపుతూ, అన్ని విధాల ఈ పదవికి అర్హులని గుర్తించి, మిమ్మల్ని ఈ పదవిలో నియమించడానికి నిర్ణయం తీసుకొన్నందుకు సభాపక్ష నాయకులకు కూడ నా అభినందనలు తెలుపుతున్నాను. ఈ రోజు మనం ఉపన్యాసాలు అయితే చేస్తున్నాం కాని, శాసనసభ గురించి ప్రజల్లో ఏ విధమైన అభిప్రాయం ఉందో శాసనసభ్యులందరూ ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉంది. సినిమాలలోను, పత్రికలలోను కూడా మన నడవడిక తీరును గురించి కార్టూన్లు వేసే పరిస్థితిని మనం

చూస్తూ వున్నాం. ఇలాంటివి ఏ కొంచెం మాట్లాడినా సభావాక్కుల క్రింద కొంతమంది అభ్యంతరాల వంటివి లేవనెత్తడం కూడా చూస్తూ వున్నాం. ఈ అభ్యంతరాలు లేవదీసే బదులు ఈ సభ హుందాతనాన్ని ఏ విధంగా నిలపాలి అనేది ప్రతి ఒక్కరం ఆలోచిస్తే సభా వాక్కులే కాక సభలో వుండే లోపాలు కూడా మనం ఎత్తిచూపడంలో కూడా తప్పులేదని నా అభిప్రాయం. ఆ విధమైన విశాల దృక్పథం కూడ మనలో వుండాలని చెప్పి నేను భావిస్తున్నాను. మరి ఈ విధంగా వున్న పరిస్థితులలో ఈ 10వ శాసనసభకు మీరు అధ్యక్షులుగా ఎన్నికై, ఈనాడు వున్న విలువలను కొన్నింటినైనా సరిదిద్ది, గతంలో వున్న విలువల స్థాయికి ఈ 10వ శాసనసభను తీసుకురావాలని, తేసుకురాగలరని ఆశిస్తూ మిమ్ముల్ని మరొకసారి అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- ఈ 10వ శాసనసభ అధ్యక్షులుగా ఒక సమర్థవంతమైన శాసనసభ్యుడిని, అనుభవం గల శాసనసభ్యుడిని మా పార్టీ అధినేత, శాసనసభ నాయకులు అయిన ముఖ్యమంత్రిగారు ఎంపిక చేయడం విషయంలో మొట్ట మొదటిసారిగా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. అన్ని పక్షాల వారు, కూడా సహకరించి యునానిమస్‌గా ఆ స్థానాన్ని కట్టబెట్టిన ప్రతిపక్షం వారిని కూడా అభినందిస్తున్నాను. 1983వ సంవత్సరం నుంచి నేటి వరకూ శాసనసభలో మీ ప్రవర్తన. నడవడిక మీతో అప్పటినుండి శాసనసభ్యునిగా వున్న నాకు తెలుసు. ఈ శాసనసభలో 1983 నుంచి నేటి వరకుఉ జరిగిన పరిణామాలన్నీ దృష్టిలో వుంచుకుని, ఈ శాసనసభ హుందా తనాన్ని, గౌరవాన్ని పెంచే రీతిలో - మేమందరం కూడా పూర్తి స్థాయిలో ప్రతిపక్షాలతో సహా సహకరించగలమని హామీ యిచ్చినందువల్ల, మీరు కఠినంగాను, న్యాయబద్ధంగానూ ఈ శాసనసభ ఔన్నత్యాన్ని పెంచి, భారతదేశంలోనే ఉన్నత సాంప్రదాయాలు నెలకొల్పేటట్లు చేయడంలో మా సంపూర్ణ సహాయ సహకారాలు అందచేస్తామని, ఆ బాధ్యతలు ఉన్నతంగా నిర్వహించే విధంగా భగవంతుడు తమకు ఆయురారోగ్యాలు కల్పించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఇంకా చాలామంది దీనిమీద మాట్లాడవలసిన వారున్నారు. కాని సమయం లేదు కాబట్టి వీరికి అవకాశం రావడం లేదు.

సభానాయకులు, గౌరవ ముఖ్యమంత్రిగారు, వివిధ పార్టీలకు చెందిన ప్రతిపక్ష నాయకులు, మంత్రులు, గౌరవ శాసనసభ్యులు ఈ 10వ శాసనసభకు నన్ను ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఈ గౌరవం కలిగించినందుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. సభ్యులంతా నా గురించి వెలిబుచ్చిన అభిప్రాయాలకు వారికి నా అభివందనాలు. ఈ సభను హుందాగా నడపడానికి, గౌరవ ప్రతిష్టలను యినుమడింపజేయడానికి, సత్‌సంప్రదాయాలను నెలకొల్ప డానికి నేను శక్తివంచన లేకుండా కృషి సలుపగలనని మనవిచేస్తున్నాను. ఈ సభ నిర్వహణలో మనం అనేక సమస్యలను ఎదుర్కోవలసి వుంటుంది. వాటన్నింటినీ ప్రజా సంక్షేమ దృష్టితో, ప్రజాస్వామ్య పద్ధతిలో మనం పరిష్కరించుకోవాలే తప్ప మైకులు లాక్కోవడం, బిల్లులు విరగ్గొట్టడం వంటి చర్యలకు పూనుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం. ఒకరిపై ఒకరు

నిందలు వేసుకోవడం – సభకు అంతరాయం కలిగే విధంగా నడుచుకోవడం సభకు గౌరవం కాదు. సమస్యకు తన మేధస్సుతో స్పందించాలే తప్ప భుజబలంతో కాదు. శాసనసభలో మనకు గల సమస్యలను దృష్టిలో వుంచుకుని, కాలాన్ని సద్వినియోగపరచుకోవాలి. This House is for the debate cn public issues but not for confrontation ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని ప్రజాప్రతినిధులుగా మిమ్ములను యిక్కడకు పంపడం జరుగుతోంది. వారి ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా సభా కార్యక్రమాలు నడుపుకోవడం మనందరి బాధ్యత. ఈ సభాకార్యక్రమాలు ప్రజలకు తెలియజేయడంలో పత్రికలు ప్రముఖపాత్ర వహించవలసివుంటుంది. కనుక పత్రికా ప్రతినిధులు అందరూ వారి బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారని ఆశిస్తాను. ఈ సభను గౌరవప్రదంగా నడపడానికి మీ అందరి సహకారాన్ని కోరుతున్నాను. ఈ 10వ శాసనసభ పనితీరు యితరులకు మార్గదర్శకంగా వుండేలా సభను నడిపేలా నాకు సహకరిస్తారని ఆశిస్తాను. ఈ 10వ శాసనసభలో చాలామంది కొత్త వాళ్ళు రావడమే కాకుండా నాలుగైదు పర్యాయాలు కూడా ఎన్నికైన వారు కూడా రావడం జరిగింది. చాలామంది మేధావులు, పెద్దవారు, బాగా చదువుకున్న వారు విద్యావేత్తలు, అనుభవం వున్నటువంటి ప్రజానాయకులు ఈ సభలో అడుగుపెట్టడం జరిగింది. ఇంతకుముందు శాసనసభలో జరిగిన తీరు మనకందరకూ తెలిసిన విషయమే. ఈనాడు ఆంధ్రప్రదేశ్ 10వ శాసనసభ యొక్క పనితీరును ప్రజలు గాని, పత్రికలు గాని, మరి మిగతా రాష్ట్రాలు గాని పరిశీలిస్తున్నాయి. అందుచేత ప్రతి శాసనసభ్యుడికి, అధికార పక్ష సభ్యులకు పరభుత్వంలో వున్న ప్రతినిధులకు, అదే విధంగా ప్రతిపక్ష సభ్యులకు ఈ సందర్భంగా మనవిచేసేది – లీడర్ ఆఫ్ ది హౌస్ మాట్లాడుతూ చెప్పినట్లు, మీరందరూ నాకు సహకరించవలసి వుంటుంది. ఈనాడు అందరం చిత్తశుద్ధితో సమాజంలో వుండే అసమానతలు తొలగిపోవడం కోసం, సమాజంలో అట్టడుగువర్గాలకు న్యాయం చేయడం కోసం శాసనసభకు వచ్చిన వాళ్ళం. వారి సమస్యలు విషయంలో యిక్కడ పార్టీల ప్రమేయం లేకుండా, వ్యక్తులతో ప్రమేయం లేకుండా, మతాలతో ప్రమేయం లేకుండా, కులాలతో ప్రమేయం లేకుండా అందరమూ కలిసి శాసనసభలో సరైన రీతిలో, సక్రమమైన రీతిలో వ్యక్తంచేసి, వాళ్ళ యొక్క కష్టనష్టాలు తీర్చడం కోసం నాకు సహకరిస్తారని ఆశిస్తాను. మనము యిక్కడ ఈ 10వ శాసనసభలో ప్రజా సమస్యలపై ఏమి తీర్పు యిస్తామో అని ప్రజానీకం ఎదురుచూస్తూ వుంటారు. ఆ తీర్పును మనం సక్రమమైన పద్ధతిలో యిచ్చినట్లయితే అది అందరికీ క్రెడిట్ ఉంటుంది. అంతే తప్ప మనం ఏదో ఈ సభకు స్వంతపనులకోసం గాని, మరొక విధంగా గాని వచ్చి కాలాన్ని వృధా చేసినట్లయితే అది ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు తెచ్చినట్లవుతుంది. అందుచేత నేను పదే పదే ఈ సందర్భంగా మనవిచేసేది, అందరూ నాకు అన్ని విధాలా సహకరిస్తారని, డిగ్నిటీని, డెకోరమ్‌ను, డీసెన్సీని, హుందాతనాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాను. అదే విధంగా ప్రతిసారీ రాజీనామా గురించి మాట్లాడారు. ఇది స్పీకర్సు కాన్ఫరెన్సులో అనేక సందర్భాలలో వచ్చినమాట వాస్తవమే. అయితే – What is the essence behind the resignation? ఆ తీర్మానాలలో చెప్పింది, "ఏకగ్రీవంగా ఎన్నుకునేటట్లు, అతనికి పోటీ లేకుండా చేసినట్లయితే" – అనే క్లాజును పెట్టుకోవడం జరిగింది. దీని వెనుక – స్పీకరుగా ఎన్నుకోబడిన వ్యక్తి వెంటనే పార్టీకి రాజీనామా

చేయాలన్న ఉద్దేశ్యం వెనుక ఉన్న ప్రాధాన్యత – నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నది·
విద్యాసాగరరావుగారికి గాని, ఎవరికీ గాని సందేహం అక్కరలేదు· రాజీనామా చేసినా,
చేయకపోయినా నేను నిష్పక్షపాతంగా ఈ హౌస్‌ను కండక్ట్ చేస్తానని మరొకసారి సభ్యు
లందరికీ హామీ యిస్తున్నాను· అదే విధంగా ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు –
ప్రభుత్వపరంగా ఏ విధమైన ఆటంకాలు లేకుండా, ప్రజాస్వామ్యానికి ప్రత్యేక ప్రాముఖ్యం
యివ్వడం జరుగుతుందని· ఏ విధమైన యిబ్బందులు లేకుండా అధికారపక్ష సభ్యులు
కోఆపరేట్ చేయడం జరుగుతుందని, ప్రతిపక్ష సభ్యులు, మిగతా సభ్యులు కూడా చెప్పారు·
చాలా సంతోషం· మీరిచ్చిన సలహాలకు చాలా కృతజ్ఞుడిని· మిత్రులందరూ చాలా సలహాలు 12·10
యిచ్చారు· ఈ సలహాలు వారు ఇచ్చినందుకు చాలా కృతజ్ఞతలు· ఈ సలహాలను పరిగణనము·
లోకి తీసుకొని వీలయినంతవరకు ఆచరించడానికి సభ్యులందరూ సహకరించాలి· ఆ విధంగా
సహకరించినట్లయితే ఈ సభ అత్యున్నతమయిన సభ కావడమే కాకుండా ఆదర్శవంతమయిన
సభ అవుతుంది· మిగిలిన వారు కూడా దీనిని ఒక చక్కని ఉదాహరణగా తీసుకొనే అవకాశం
కలిగించాలని మీ అందరినీ కోరుతూ, నన్ను ఏకగ్రీవంగా శాసనసభాపతిగా ఎన్నుకున్నందుకు
మరోసారి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను·

## ప్రకటనలు

### (1) ఉపసభాపతి ఎన్నిక గురించి.

Mr. Speaker:- I am to announce to the House that under Rule 8 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, election to the Office of Deputy Speaker will be held at 8.30 a.m.on Tuesday, the 17th January 1995.

The nomination papers for the election to the Office of Deputy Speaker shall be delivered to the Secretary at any time between 10.30 a.m. and 5.00 p.m. on Monday, the 16th January, 1995 either by the proposer or the candidate nominated.

### (2) శాసనసభలో వివిధ పార్టీల నేతల నియామకముల గురించి.

Mr. Speaker:- I am to announce to the House that I have received a letter from Sri P. Nageswara Rao, M.L.A., informing that the following were elected as Office bearers of the Communist Party of India Legislature Party.

1. Sri P. Nageswara Rao - Leader
2. Sri Ch. Vittal Reddy - Deputy Leader
3. Sri Vanka Satyanarayana - Deputy Leader
4. Sri K. Subba Rao - Whip
5. Sri K. Rama Krishna - Secretary.

I am also to announce that I have received a latter from Sri B. Venkateswara Rao, M.L.A., informing that Sri B. Venkateswara Rao, Sri P. Ramaiah and Sri J. Venkaiah were elected as Leader, Deputy Leader and Whip of the Communist Party of India (Marxists) Legislature Party, respectively.

I am further to announce that I have received a letter from Sri P. Ramaswamy, M.L.A., informing that Sri Ch. Vidyasagar Rao, Sri B. Bal Reddy and Sri P. Ramaswamy were elected as Leader, Deputy Leader and Whip of the Bharatiya Janata Party respectively.

## (3) గవర్నరుగారి ప్రసంగం గురించి.

Mr. Speaker:- The Governor will address the Members of this Legislative Assembly at 4.00 p.m. today i.e. the 12th January. 1995. After the Governor's address, the house will meet again at 8.30 a.m. , on Monday the 16th January, 1995.

(Now the House stands adjourned to meet again at 4.00 p.m. today)

(The House then adjourned at 12.12 p.m. to meet again at 4.00 p.m. on the same day)